Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 306 | హైదరాబాద్ | సోమవారం | 22 -07 - 2024 | పేజీలు: 8 | రూ.3/-




# ఘనంగా మహంకాళి బోనాల పండుగ..

● అమ్మవారి దర్శనంలో హర్యానా గవర్నర్ ● అమ్మవారి దర్శనంలో సీఎస్

● భారీ బందోబస్తు.. ● భారీగా తరలివస్తున్న భక్తులు..




**తెలంగాణ వీణ/సికింద్రాబాద్,జులై21:** సికింద్రాబాద్‌లో ఉజ్జయిని మహంకాళి బోనాల పండగ ఘనంగా జరుగుతోంది. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు.మహంకాళికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పండితులు ముఖ్యమంత్రికి వేదమంత్రోచ్ఛరణల నడుమ ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మహాకాళి అమ్మవారిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు జరుపుకునే పవిత్రమైన రోజున అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో వందల ఏళ్లుగా బోనాల ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ఎవరు ఏ రంగంలో ఉన్నా.. ఎంత స్థాయిలో ఉన్నా దేవతలను పూజించే విధానాలు ఒకేలా ఉంటాయన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందామని మంత్రి తెలిపారు. భక్తుల సౌకర్యాల్లో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాలని అధికారులను సీతక్క ఆదేశించారు. తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్.. కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. పట్టువస్త్రాలతోపాటు అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. బోనాల జాతర సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తుండటంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొన్నది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.**అమ్మవారి దర్శనంలో హర్యానా గవర్నర్...**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికారు.**అమ్మవారి దర్శనంలో సీఎస్...** తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమె బోనం ఎత్తుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. **భారీ బందోబస్తు..** సికింద్రాబాద్ ఉజ్జయిని ఉజ్జయిని మహంకాళి బోనాలకు భారీ భద్రత ఏర్పాటుచేశామని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎప్పటిలాగానే బోనాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయని తెలిపారు. బోనాలకు అన్ని శాఖలను సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేశామన్నారు. పోలీస్ శాఖ నుండి 1500 మంది బందోబస్తులో విధుల్లో ఉన్నట్లు తెలిపారు. మహిళల భద్రత దృష్ట్యా షి టీమ్స్‌ను ఏర్పాటుచేశామన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో బోనాలు కొనసాగుతున్నాయన్నారు. మహంకాళి పోలీస్ స్టేషన్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నామని సీపీ తెలిపారు.



## మేడిగడ్డపై ముఖ్యమంత్రి సమీక్ష..

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జులై21:** మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు, పరీక్షలు, కమిషన్ విచారణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో శాఖ మంత్రి ఉత్తమ్కుమార్‌రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, రాష్ట్ర నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్?తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమావేశమయ్యారు. ఢిల్లీలో శనివారం జరిగిన నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలను మంత్రి ఉత్తమ్కుమార్‌రెడ్డి, అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయా అంశాలపై ముఖ్యమంత్రి తన అభిప్రాయాలను వారికి తెలియజేశారు. సోమవారం ఢిల్లీలో జరగనున్న ఎన్డీఎస్ఏ సమావేశంలో అధికారులు, ఇంజినీర్లు సమావేశంపైన ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

## ఆ విషయంలో నెహ్రూ తర్వాత మోడీనే: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**తెలంగాణ వీణ/సికింద్రాబాద్,జులై21:** 2024 పార్లమెంట్ ఎన్నికల్లో దేశ వ్యతిరేక శక్తులన్నీ బీజేపీకి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారాలు, కుట్రలు చేశాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపిం చారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని, రిజర్వేషన్లు తొలగిస్తారని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ జిల్లా కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఎవరెన్ని ప్రయ త్నాలు చేసినా మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రధాని మోడీ చరిత్ర సృష్టించారని కేంద్ర మంత్రి చెప్పారు. చరిత్రలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ని కాంగ్రెస్ పార్టీ అనేకసార్లు అవమానించిందని, ఆయన్ని ఎన్నికల్లో ఓడించాలని కుట్రలు చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. అధికారం, ఎన్నికలతో సంబంధం లేకుండా సంస్థాగతంగా ముందుకెళ్లే పార్టీ బీజేపీ మాత్రమే అని అన్నారు. దేశంలో సిద్ధాంతపరంగా, కార్యకర్తల ఆధారంగా, ప్రజాస్వామ్యయుతంగా నడుచుకునే పార్టీ బీజేపీనే అని కార్యకర్తలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

**ఆర్టికల్ 370 రద్దు బీజేపీ ఘనతే..**

పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి జవహర్ లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి నరేంద్ర మోడీ ఘనత సాధించారంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్‌లో దేశ వ్యతిరేక శక్తులను పెంచి పోషించేందుకు వీలుగా ఉన్న ఆర్టికల్ 370ని రద్దు చేసి బడుగు, బలహీన వర్గాలు, మహిళలకు హక్కులు కల్పించిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100సీట్లు కూడా సాధించలేదు కానీ రాహుల్ గాంధీ మాత్రం తానే ప్రధానమంత్రి అయిపోయినట్లు ఊహల్లో తేలిపోయారని ఎద్దేవా చేశారు. దేశ చరిత్రలో ఎన్నికల్లో ఓడిపోయి సంబరాలు చేసుకున్న పార్టీని మొదటిసారి చూశానని కాంగ్రెస్‌ను ఉద్దేశించి ఆయన అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎలక్షన్ ప్రచారం చేసుకోవచ్చని కానీ దేశ వ్యతిరేక శక్తులు, తీవ్రవాద

వివరాలు 2లో

## జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులకు జలకళ..

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జులై21:** ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. దీంతో పాలమూరు వరదాయిని జూరాల జలాశయానికి వరద నీరు పోటెత్తుతోంది.ఆదివారం ఇన్ఫ్లో 92 వేల క్యూసెక్కులు ఉండగా ఔట్ ఫ్లో 1.71లక్షల క్యూసెక్కులుగా ఉంది. వరద ఉధృతి పెరగటంతో 17 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.51 మీటర్లు కాగా, ప్రస్తుత నీటి మట్టం 317.17 మీటర్లకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా, ప్రస్తుతం నీటి నిల్వ 7.04 టీఎంసీలుగా నమోదైంది. ఎగువన వర్షాలు ఉండటంతో కృష్ణమ్మ ఉధృతి పెరుగుతోంది.జోగులాంబ గద్వాల జిల్లాలోని నదీ పరీవాహక ప్రాంతాలైన నాగర్దొడ్డి, గార్లపాడు, వామన్పల్లి ప్రాంతాల్లో తీరం వద్దకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. నారాయణపేట జిల్లాలోని కృష్ణా, మక్తల్ మండలాల పరిధి నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. మూడు, నాలుగు రోజులు భారీ వర్షాలు ఉండటంతో కృష్ణకు వరద ప్రవాహం పెరిగే అవకాశముంది. జూరాల గేట్లు ఎత్తడంతో వరద శ్రీశైలం జలాశయం వైపు పరుగులు పెడుతోంది.



## మూసీ ప్రాజెక్టు సుందరీకరణ వ్యయంపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు..



**తెలంగాణ వీణ/హైదరాబాద్,జులై21:**మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టు వ్యయం రూ.1.5లక్షల కోట్లకు పెంచడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అభ్యంతరం వ్యక్తం చేశారు.మొదట రూ.50వేల కోట్లుగా అంచనా వేశారని తర్వాత రూ.70వేల కోట్లకు సవరించారని, మళ్లీ ఇప్పుడు ఏకంగా దాన్ని రూ.1.5లక్షల కోట్లకు ప్రతిపాదించడంపై ఆయన అనుమానాలు లేవనెత్తారు. తెలంగాణ రైతుల అదృష్టాన్ని మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టును గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.80వేల కోట్లతో పూర్తి చేస్తే కాంగ్రెస్ ఘోరంగా విమర్శించిందని ఆయన అన్నారు. మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ నది సుందరీకరణకు రూ.1.5లక్షల కోట్లు ఖర్చు చేయడం పలు సందేహాలకు తావిస్తోందని ఆయన చెప్పుకొచ్చారు.అంత ఖర్చు చేస్తే మూసీ ప్రాజెక్టు వల్ల ఎంత మంది రైతులకు లబ్ధి చేకూరుతుందో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చెప్పాలని ఎమ్మెల్యే కేటీఆర్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టే మూసీ ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం ఎన్ని టీఎంసీలో చెప్పాలన్నారు కేటీఆర్. ఎన్ని ఎకరాలకు సాగునీరు వస్తుందో చెప్పాలని, పంట దిగుబడి ఎంతమేర పెరుగుతుందని ఆయన ప్రశ్నించారు. అలాగే ఏ పారిశ్రామిక అవసరాలు తీరుతాయో, కొత్తగా ఎన్ని భారీ రిజర్వాయర్లు నిర్మిస్తారో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రశ్నలు వేశారు.చివరి దశలో ఉన్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కంటే మూసీ ప్రాజెక్టుకు సీఎం రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యం ఎందుకు ఇస్తున్నారో చెప్పాలన్నారు కేటీఆర్. తక్కువ బడ్జెట్‌తో పూర్తి చేయగల ఇతర నీటిపారుదల ప్రాజెక్టులను వదిలిపెట్టి మూసీ మీదే శ్రద్ధ పెట్టడంలో ఉద్దేశం ఏంటని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టులో అవినీతి, నిధుల దుర్వినియోగాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిపై తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉందని ఆయన హెచ్చరించారు.



## అసెంబ్లీకి ఎమ్మెల్యేలు పసుపు రంగు దుస్తుల్లో రావాలి: టీడీఎల్పీ

**తెలంగాణ వీణ/అమరావతి,జులై21:** రేపటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలకు పసుపు రంగు దుస్తులు, సైకిల్ గుర్తు కండువాలతో హాజరుకావాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు టీడీఎల్పీ సూచించింది.తొలుత వెంకటపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి అసెంబ్లీకి వెళ్లాలని తెలిపింది. కాగా రేపటి నుంచి ఐదు రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఉదయం 10 గంటలకు ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను, వరద ఉధృతిని పరిశీలించిన మంత్రి సీతక్క...



**తెలంగాణ వీణ/ములుగు, జులై21:** ములుగు మండలం లోని జాకారం గట్టమ్మ దేవాలయం మధ్యలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను మరియు అక్కడి వరద ఉధృతిని పరిశీలించిన మంత్రి డాక్టర్ సీతక్క, ఈ సందర్భంగా మాట్లాడుతూగత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాతీయ రహదారి పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనుల ను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలకు రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ములుగు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఉన్నందున ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు ఎవ్వరూ రావద్దని ముఖ్యంగా వాగులు వంకలు పొంగిపొర్లుతు న్నాయి ఎవ్వరూ కూడా చాపల వేటకు వెళ్లవద్దని జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది లోతట్టు ప్రాంతాల లో ఉన్న ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించి విధంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి సీతక్క సూచించారు.

## అప్రమత్తంగా లేకుంటే ఆ ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని దోచేస్తారు..



**తెలంగాణ వీణ/సిద్దిపేట,జూలై 21:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గత పది సంవత్సరాల పాలనలో ప్రజల్నే కాదు దేవుళ్లను సైతం మోసం చేశారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మండిపడ్డారు.బీఆర్ఎస్ హయాంలో కొమురవెల్లి మల్లన్న ఆలయ నిధులతోపాటు తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి నీళ్లు సైతం దోచుకొని పోయారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనగామ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా లేకుంటే ముత్తిరెడ్డి లాగానే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సైతం నియోజకవర్గాన్ని దోచుకుంటారని అన్నారు.ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని చేర్యాలలోని ఆయన నివాసంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మర్యాదపూర్వకంగా కలిశారు.చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాలను జనగామ జిల్లాలో కలిపేందుకు కృషి చేస్తానని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కార్యకర్తలంతా సమష్టిగా కృషి చేయాలని మల్లన్న పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీగా చేర్యాల, కొమురవెల్లి ప్రాంతాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హామీ ఇచ్చారు.

## ప్రశ్నిస్తే దాడి చేయడమే ప్రజాపాలనా?

**- మాజీ మంత్రి వేముల**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ప్రశ్నించినవారిపై దాడు లు చేయటమే ప్రజాపాలనా? అని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సర్కార్‌ను ప్రశ్నించారు. భీంగల్ మం డలం బెజ్జోరలో కాంగ్రెస్ నేతల ఇసుక అక్రమ రవాణాపై ప్రశ్నించిన బీఆర్ఎస్ కార్యకర్తపై హత్యాయత్నానికి పా ల్పడిన ఘటనను ఒక ప్రకటనలో ఖండించారు.ఇసుక అక్రమ రవాణా దందాకు పాల్పడుతూ కాంగ్రెస్ నేత లు సర్కారు ఆదాయానికి గండికొడుతున్నారని ఆరోపించారు. ఇసుక అక్ర మ రవాణా అడ్డుకుంటున్న ప్రతిపక్ష నేతలపై దాడులు, హత్యాయత్నాలకు తెగబడడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. రెవెన్యూ, పోలీసు అధికారులు ఇసుక మాఫియాతో చేతులు కలిపారని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. దాడులకు పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ఆ విషయంలో నెహ్రూ తర్వాత మోడీనే: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

శక్తులు చాప కింద నీరులా వ్యాపించి బీజేపీకి వ్యతిరేకంగా అనేక కుతంత్రాలు చేశాయన్నారు. ఓడిపోయిన తర్వాత అసహనంతో పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అబద్ధాలు, తప్పుడు ఆరోపణలతో విషం చిమ్మారని ధ్వజమెత్తారు.

### ఉగ్రవాదం అణచివేసిన ఘనత మోడీదే..

దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదం, కుటుంబ పాలన, అవినీతి బాగా పెరిగిపోయినట్లు దేశ ప్రజలు గ్రహించారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. అందుకే మూడుసార్లు ఎన్డీయేకి పట్టం కట్టారన్నారు. దేశంలో ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా అణచివేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్‌లో బాంబుపేలుళ్లతో ప్రజలు వణికిపోయారు. బొగ్గు కుంభకోణం, కామన్ వెల్త్ కుంభకోణం, 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణం వంటి అనేక కుంభకోణాలతో సుమారు రూ.12లక్షల కోట్ల అవినీతికి పాల్పడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆయన ఆరోపించారు.మోడీ ప్రభుత్వంలో దేశంలో అభివృద్ధి పరంగా అనేక మార్పులు వచ్చాయని, రానున్న పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం మరోసారి బయటపడుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. లోక్ సభ జరగకుండా అడ్డుపడటం, రాజ్యాంగం గురించి అబద్ధాలు ప్రచారం చేయడమే లక్ష్యంగా ఆ పార్టీ వ్యవహరించేందుకు సిద్ధమైందని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

# ఓపెన్ కాస్ట్ మైన్ నిర్వాసితులకు పరిహారం చెల్లించండి: సింగరేణిని ఆదేశించిన మంత్రి శ్రీధర్ బాబు...



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** లద్నాపూర్ ఓపెన్ కాస్ట్ మైన్ కోసం సింగరేణి కాలసీర్ సేకరించిన భూమిలో ఇళు నిర్మించుకున్న 280 మందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి కింద పరహారం చెల్లింపు విషయమై లబ్దిదారులతో చర్చలు జరపాలని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. మంథని నియోజకవర్గం రామగిరి మండలం లద్నాపూర్ లో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ మైన్ కోసం 2012 లో 103 ఎకరాల భూమి సేకరించింది. అందులోని 466 ఇళ్లకు నష్టపరిహారం, ఆర్ అండ్ ఆర్ కింద 721 మందికి, ఒక్కో పౌరుడికి రూ.7.5 లక్షల చొప్పున చెల్లించింది. నివాసాలు కోల్పోయినందుకు, మనుషుల పునరావాసానికి సింగరేణి మొత్తం రూ.145 కోట్లు విడుదల చేసింది. ఈ క్రతువంతా ముగిసి భూమి సింగరేణి పరమైన తర్వాత కొందరు అదే భూమిలో 1400 ఇళ్లు నిర్మించుకుని నష్టపరిహారం కోరారు. అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న శ్రీధర్ బాబు చొరవతో వారికి రూ.30 కోట్ల పరిహారం అందిచింది బొగ్గు సంస్థ. నిర్వాసితులుగా చెబుతున్న 280 మందికి ఆర్ అండ్ ఆర్ చెల్లింపులో చట్టపరమైన అడ్డంకులు ఉన్నాయని అధికారులు మంత్రి దృష్టికి తేగా వారందరితో మాట్లాడి మానవతా దృక్పథంతో పరిహారం అందించి సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో సింగరేణి సిఎండీ నేనావత్ బలరామ్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీహర్ష కోయా, మంథని ఆర్డీవో హనుమా నాయక్, సింగరేణి ఆపరేషన్స్ డైరెక్టర్ ఎన్వీకే శ్రీనివాస్, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వి రెడ్డి, రామగుండం-3 జిఎం ఎన్. సుధాకర్ రావు, జిఎం ఎస్టేట్స్ వెంకటయ్య, ఎస్టేట్ ఆఫీసర్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీస్ గౌరవాన్ని మంటగలిపే యత్నం

**- సివిల్స్ కోచింగ్ నిర్వాహకురాలు బాలలత**
**- సబర్వాల్ వ్యాఖ్యలకు వికలాంగుల సంఘాల నాయకుల ఖండన**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో దివ్యాంగ కోటా ఉండొద్దన్న సీనియర్ ఐఏఎస్ స్మితాసబర్వాల్ అభిప్రాయాన్ని సివిల్స్ కోచింగ్ సెంటర్ నిర్వాహకురాలు బాలలత ఒక ప్రకటనలో ఖండించారు. ఒక వర్గం మనోభావాలను దెబ్బతీయడంతోపాటు ఆలిండియా సర్వీసెస్ పట్ల ఉన్న గౌరవాన్ని మంటగలిపే ప్రయత్నంగా పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారులకు సరైన పనిచెప్తే, ఉద్యోగ బాధ్యతల్లో బిజీగా ఉంటారని, లేనప్పుడే ఇలాంటి నిర్లక్ష్యపూరిత వ్యాఖ్యలు చేస్తారని చెప్పారు.ఇటీవల బ్యూరోక్రాట్లకు పనిలేకుండా పోయింది' అని పేర్కొన్నారు. ఈ అంశంపై సోమవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. స్మితా సబర్వాల్ వ్యాఖ్యలపై దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్డీ) రాష్ట్ర కార్యదర్శి అడివయ్య, అధ్యక్షుడు వెంకట్ ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఆమెపై 2016 ఆర్పీడబ్ల్యూడీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దివ్యాంగులను కించపరిచేలా ఎక్స్ వేదికగా అభిప్రాయాలు వ్యక్తం చేసిన ఐఏఎస్ స్మితా సబర్వాల్ వెంటనే దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలని అఖిల భారత వికలాంగుల హకుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు దివ్యాంగులను అవమానించడమేనని దివ్యాంగుల సలహాదారుల బోర్డు మెంబర్ నర్రా నాగేశ్వర్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సివిల్ సర్వెంట్‌గా ఆమె అనర్హురాలని,



ఆమెపై సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# కాళేశ్వరంపై ఉత్తమ్‌ది పాతపాటే.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కాళేశ్వరంపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పాతపాటే పాడారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఉత్తమ్ అవాకులు చెవాకులు పేలి.. తన అవగాహన రాహిత్యాన్ని మరోసారి బయటపెట్టుకున్నారని విమర్శించారు. మేడిగడ్డ పునాదిని బలపరిచేందుకు అన్ని చర్యలు తీసుకున్నం అంటూనే మేడిగడ్డ వద్ద మట్టి పరీక్షలు సాధ్యపడలేదనడం ఉత్తమ్ తెలివితక్కువ తనానికినిదర్శనమంటూ ధ్వజమెత్తారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (NDSA) గతేడాది అక్టోబర్ చివరలో హడావుడిగా నివేదిక ఇచ్చిందని.. వండివార్చిన రాజకీయ నివేదికపై ఆనాడే విమర్శలు వెల్లువెత్తాయని గుర్తు చేశారు.ఎలాంటి పరిశీలనలు జరుపకుండా, ఎలాంటి భూభౌతిక పరీక్షలు చేయకుండా, తెలంగాణ ఇంజినీర్లతో ఏం చర్చించకుండానే ఇలా నిర్ధారణకు రావడం ఓ సంస్థ చేయాల్సిన పనికాదన్నారు. కేంద్రంలోని పాలకపక్షానికి లబ్ధి చేకూర్చేలా నివేదిక ఇచ్చిందంటూ విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజ్ రక్షణకు ఎన్‌డీఏఎస్ సలహా కోరామని, సలహాలు కోరినా ఎన్‌డీఎస్‌ఏ స్పందించలేదని స్పష్టం



చేశారు. అన్ని జాగ్రత్తలు తీసుకున్నా నదిగర్భంలో జరిగే మార్పుల కారణంగా ఈ ఘటన జరిగి ఉంటుందని ఎన్‌డీఎస్‌ఏ నివేదికలో పేర్కొనడం గర్హనీయమన్నారు. గత ప్రభుత్వంపై, తెలంగాణ ఇంజినీర్లపై బురద జల్లే ప్రయత్నమే తప్ప.. బ్యారేజీ పునరుద్ధరణకు నిర్మాణాత్మక సూచనలు చేయడంలో ఎన్‌డీఎస్‌ఏ దారుణంగా విఫలమైందన్నారు. వరదలు రాకముందే రక్షణ చర్యలు తీసుకోవాల్సిందని.. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక కోసం ప్రభుత్వ సహాయాన్ని వృథా చేసిందని విమర్శించారు. తుమ్మిడిహట్టి వద్ద కొత్తగా ప్రాజెక్టు కడుతామని ఉత్తమ్ చెబుతున్నారన్నారు. సంతోషమే.. అయినా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఏ ఎత్తున ప్రాజెక్టు కడతారో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో తుమ్మిడిహట్టిపై మహారాష్ట్ర సీఎం లేఖ రాశారని.. 2013లో కాంగ్రెస్ సీఎం చవాన్ రాసిన లేఖను ఉత్తమ్ చదవాని సూచించారు. తుమ్ముడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం గతంలోనే 148 మీటర్ల ఎత్తు దగ్గర బ్యారేజి నిర్మించేందుకు అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించామని.. మహారాష్ట్ర సర్కారు చారిత్రాత్మక ఒప్పందంపై సంతకం చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పందం ప్రకారం 148 మీటర్ల వరకు కడుతుందా? 152 మీటర్ల వరకు కడతారా? అన్నది ఉత్తమ్ స్పష్టం చేయాలన్నారు. 152 మీటర్ల వద్ద బ్యారేజీ కట్టాలంటే మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాల్సిందేనని.. ఆ తర్వాతే బ్యారేజీ పనులను ప్రారంభించాలని కోరుతున్నానన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు హడావుడిగా ప్రారంభించామనడం వాళ్ల వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడమే తప్ప మరోటి కాదన్నారు. ప్రాజెక్టుపై ఉత్తమ్ అవగాహన లేకుండా మాట్లాడారని.. రూ.లక్షకోట్ల ప్రజాధనం వెచ్చి నిర్మించారంటూ ఉత్తమ్ పాతపాటే పదారన్నారు. ఐదేళ్లలో కాళేశ్వరంలో పంప్ అయిన నీళ్లు 65 టీఎంసీలు మాత్రమేనని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు.

# మేడిగడ్డకు పోటెత్తిన వరద.. ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో 4,87,010 క్యూసెక్కులు

**తెలంగాణ వీణ/జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బరాజ్‌కు వరద ప్రవాహం పోటెత్తుతోంది. ఎగువన ఉన్న మహారాష్ట్రలోని ప్రాణహిత, తెలంగాణలోని గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఆదివారం బరాజ్ ఇన్‌ఫ్లో 4,87,010 క్యూసెక్కులకు పెరిగింది. మొత్తం 85 గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు.అదేవిధంగా అన్నారం బరాజ్‌కు 16,870 క్యూసెక్కుల నీరు వస్తుండగా, మొత్తం 66 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. అలాగే ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద ఎగువనుంచి 8 లక్షల 8 వేల 340 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. దీంతో బరాజ్ వద్ద గోదావరి నీటిమట్టం 82 మీటర్ల ఎత్తుకు చేరుకుంది.మొత్తం 59 గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు.



# నిరుపేదలకు ఆపన్నహస్తం

**- వరంగల్ సెంట్రల్ రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా బండారి కుమారస్వామి**








**తెలంగాణ వీణ/వరంగల్,జూలై21:**నిరుపేదలకు ఆపన్నహస్తం అందించడమే వరంగల్ సెంట్రల్ రోటరీ క్లబ్ లో అంతర్భాగమే సేవ చేయడం అని నూతన అధ్యక్షుడు బండారి కుమారస్వామి అన్నారు.ఆదివారం బండారి కుమారస్వామి నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు.కార్యదర్శిగా ఒధానాల సదానందం,కోశాధికారిగా పొన్న హరినాథ్ లు బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమం హంటర్ రోడ్ లోని పిఆర్అర్ ఫంక్షన్ హాలులో రోటే రియన్ కె. శరత్ చౌదరి ముఖ్య అతిథిగా రోటేరియాన్ డాక్టర్ శరత్ బాబు,రోటేరియన్ నరసింహ యాదవ్,రోటే రియన్ గార్ల పాటి శ్రీనివాసులు సమక్షంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులలో ఫెడరేషన్ అఫ్ ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్స్ అఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు,డాక్టర్. రమేష్ కుమార్,అధ్యక్షులు వరంగల్ జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్, ఎస్.శ్రీనివాస్ రావు,ఏసిపి. ప్రముఖ వ్యాపారస్తులు చిల్వూరి రాజేందర్ ఉన్నారు.వారు నూతనంగా ఎన్నికైన కుమారస్వామి ని సన్మానించడం అందరిని ఆకర్షించింది.ఈ సందర్భంగా అధక్షులు కుమారస్వామి మాట్లాడుతూ..వరంగల్ సెంట్రల్ రోటరీ క్లబ్ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.రోటరీ వ్యవస్థ ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.అటువంటి కార్యక్రమాలు ఇంకా రెట్టింపు చేస్తూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు.జూలై నెలలో వంద మంది విద్యార్థినులకు సైకిల్ అందచేశామని తెలిపారు. చాలా మందికి కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ప్రజాహిత కార్యక్రామాలకు ప్రాధాన్యమిస్తూ పేదరికంతో బాధపడే వారికీ ప్రాముఖ్యత ఇస్తూ బిపిఎల్ వారికి అందుబాటులో సంస్థ పని చేస్తుందని తెలిపారు. నూతన అధ్యక్ష పదవితో తనపై ఇంకా భాధ్యత పెరిగిందని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన మిత్రులకు,శేయోభిలషులకు శుభాకాంక్షలు తెలిపిన వారికి సభకు హాజరైన వారికి కృత్షతలు తెలిపారు.

## మహంకాళి అమ్మవారిని దర్శనం కార్పొరేటర్ రాజ్యలక్ష్మి




**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** ఉదయం సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి ఆలయంలో మహంకాళి అమ్మవారిని వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ,డివిజన్ నాయకులతో కలసి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రజలందరి శ్రేయస్సుకై అమ్మవారి కృప ఉండాలని ప్రార్థించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాయి సురేష్ గోపాల్,శ్రీకాంత్ యాదవ్,మహేష్,నరేందర్,శివ ,సాయి పాల్గొన్నారు.

## సాయి బాబా ఆలయంలో పరమేశ్వర్ రెడ్డి పూజలు



**తెలంగాణ వీణ, ఉప్పల్:** గురు పౌర్ణమిని పురస్కరించుకుని ఉప్పల్ ధర్మపురి కాలనీలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా సాయి బాబా ఆలయంలో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ధర్మపురి కాలనీ సాయిబాబా దేవాలయ ఛైర్మెన్ మధుకర్ రెడ్డి ,మాణిక్ ప్రభు ,లక్ష్మయ్య ,పర్వేశ్ సింగ్ ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,బజార్ జగన్నాథ్ గౌడ్ ,ఆగం రెడ్డి ,సందీప్ భూషణ్ ,జంగయ్య గీత ,పాల్గొన్నారు ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## నా తెలంగాణ కోటి రతనాల వీణ

**- నేడు దాశరథి జయంతి**

**తెలంగాణ వీణ/నెల్లికుదురు,జూలై21:** నాటి రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఉద్యమం సమయంలో ఇటీవలి కాలంలో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన సమయంలో నైనా అతని గేయాలు రచనలు ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన,తన ఇంటి పేరు తన పేరుగా నిలిచిన కవి రచయిత దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం "తొలి అక్షరం"పాఠకులకు. మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మారుమూల గ్రామంలో దాశరథి వెంకటమ్మ,వెంకటాచార్యుల పుణ్య దంపతుల రెండవ సంతానం దాశరథి కృష్ణమాచార్యులు 22 జూలై1925 న జన్మించినారు.తెలంగాణ విముక్తి కోసం అవిరాళ్ళంగా కృషి చేశాడు.నాతెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రేరణను అందించారు. కవి దాశరథిపలు సినిమాలకు గేయ రచయితగా పనిచేసి తనదైన ముద్ర వేసుకున్న అలనాటి రచయితలలో ఒకరుగా నిలిచారు.తెలంగాణకు చెందిన కవి రచయిత నిజాం ప్రభువులను ఎదిరిస్తూ తన రచనలతోఉద్యమ స్ఫూర్తిని గావింపగా దాశరథి కృష్ణమాచార్య ఉపాధ్యాయుడిగా పంచాయతీ ఇన్స్పెక్టర్,ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేశాడు.సాహిత్యంలో అనేక ప్రక్రియల్లో కృషి చేశాడు కథలు నాటికలు నవలలు సినిమా పాటలు కవితలు వ్రాశారు.నిజాం పాలకులు చిత్రహింసలకు గురిచేసిన రకరకాల హింసలను అనుభవిస్తూ తెలంగాణ లో అపార సంపద కలిగిన వెనుక పడిపోయిందని తన రచనలు గేయలతో అవేదన ఆందోళన వెలిబుచ్చాడు.తెలంగాణను చూసి చలించి పోయాడు పీడిత ప్రజల గొంతుకగా మారి నినదించారు."రైతుదే తెలంగాణ రైతుదే"ముసలి నక్కకు రాచరికంబు దక్కునే అని గర్జించాడు దగా కోరు బడా చోరు రజాకార్ల పోకడలు దిగిపొమ్మని జగత్ అంతా చిక్కుడుతున్నది.దిగిపోవోయ్ దిగిపోవోయ్ అని నిజామును సూటిగా గద్దిస్తూ రచనలు చేశాడు. ఆంధ్ర మహాసభలో చైతన్యవంతమైన పాత్ర వహించారు నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించగా ఆయనతో మరో 150 మందితో ఖైదు చేసిన నిజాం ప్రభుత్వంనకు వ్యతిరేఖంగా జైలు గోడపై పళ్ళు తోముకునే బొగ్గుతో పద్యాలు రాసి దెబ్బలు తిన్నాడు. దాశరథి ఊరూర సంస్కృతిక చైతన్యం కలిగించాడు. 1953లో తెలంగాణ రచయితల సంఘాన్ని స్థాపించి అధ్యక్షులుగా జిల్లాలలో సాహితీ రంగంలో చైతన్యాన్ని నిర్మించాడు తెలంగాణ తల్లి మీద ఎన్నో ఎన్నెన్నో పద్యాలు ఉర్దూలో తెలుగులో రాసి అనేక కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు గెలుచుకున్నాడు కళా ప్రపూర్ణ ,,డి లిట్ కవి సింహం కవి సామ్రాట్ అనేక బిరుదులు పొందాడు. ఆవేశంతో ఆలోచనలతో ఆయన కవితలు కత్తి అంచుపై కదం తొక్కాయి అభ్యుదయ భావాలతో సమాజంలో అనేక సమస్యలపై అలుపెరుగని పోరాటంతో ఆయన రాసిన ఎన్నో పద్యాలు కవితలు ప్రజలను ఉద్యమాలవైపు నడిపించాయి, చైతన్యవంతులను చేశాయి ఆయన రచించిన అగ్ని ధార రుద్రవీణ నవలలు సినిమా గేయాలు ప్రజల నాలుకలపై నేటికీ వేయిన్నోళ్లు చాటుతున్నాయి.1987 నవంబర్ 5వ తేదీన ఈలోకం నుండి వెళ్ళి పోయిన అయన రచనలు గేయాలు నేటి తరానికి స్ఫూర్తి దాయకంగా నిలిచాయి.



## జిల్లాకు దాశరథి పేరు నామకరణం చేయాలి

**- కవి రచయిత బొమ్మిడి వినోద రెడ్డి**



**తెలంగాణ వీణ/నెల్లికుదురు,జూలై21:** మహబూబాబాద్ (మానుకోట) జిల్లాకు ప్రముఖ సాహితీ రచయిత కవి దాశరథి కృష్ణమాచార్య పేరును నామకరణం చేయాలని కవి రచయిత బొమ్మిడి వినోద రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ..నేటి నుండి దాశరథి శత జయంతి ఉత్సవాలు ఎమ్మెల్సీ తక్కళపల్లి రవీందర్ రావు నేతృత్వంలో ఘనంగా నిర్వహించుటకు సన్నాహాలు చేయడం జరిగిందన్నారు.మారుమ్ముల గ్రామంలో పుట్టిన దాశరథి తన రచనలు గేయాలతోతన కీర్తిని ఖండాంతరాలు చాటయాన్నారు.తె లంగాణ ఉద్యమానికి మానుకోట గడ్డ పెట్టింది పేరుగా నిలిచి పోయిన నేపథ్యంలో దాశరథి పేరు జిల్లాకు నామకరణం చేయడంలో ఓ గొప్ప విషయంగా చేపుకోవచ్చన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసిన అనంతరం కొన్ని జిల్లాలకు నాటి పోరాటయోధుల పేర్లు నామకరణ చేయడం జరిగిందనిఈ సందర్భంగా గుర్తుచేశారు.జిల్లా నుండి ప్రభుత్వంలో ప్రభుత్వ సలహా దారుడిగా కీలక బాధ్యతలు చేపట్టుతున్న మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు లు వచ్చే అసెంబ్లీ సమావేశంలో తీర్మానాలు చేసే విధంగా చొరవ చూపాలని అయన కోరారు.ద

## మెట్రో హాస్పిటల్‌లో అరుదైన చికిత్స

**- మహిళలకు కడుపులో 9 కేజీల గడ్డ తొలగింపు**

**- డాక్టర్ రాము గౌడ్‌కి పలువురు అభినందనలు**

**- డాక్టర్‌ని సన్మానించిన ఎమ్మార్పీఎస్ బీసీ సంఘం నాయకులు**





**తెలంగాణ వీణ/ ఖమ్మం, జూలై21:** పట్టణ కేంద్రంలోని ప్రకాష్ నగర్ చెందిన మానుకొండ ఉపేందర్ సలోమి దంపతుల కూతురు అఖిలకు గత తొమ్మిది నెలల నుంచి తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ ఉండగా, కొన్ని హాస్పటల్ తిరిగి మెట్రో హాస్పిటల్ డాక్టర్ పి రాము గౌడ్ ని కలిసి సంప్రదించారు డాక్టర్ సకాలంలో స్పందించి సస్త్ర చికిత్స ద్వారాఅరుదైన ఆపరేషన్ చేసి ఎంతో శ్రమించితొమ్మిది కేజీల గడ్డను తొలగించడం జరిగింది డాక్టర్ రాము గౌడ్ ని పేషంట్ అఖిల కుటుంబీకులు ఎమ్మార్పీఎస్ నగర నాయకులు, ప్రకాష్ నగర్ గౌరవ మాదిగ సంఘం అధ్యక్షులు కొల్లి విద్యాసాగర్, బీసీ సంఘం నాయకులు యల్ రామ్మూర్తి గౌడ్, మాదిగ సంఘం అధ్యక్షులు మానకొండ ఉపేందర్, కిన్నెర రాము, జి రామకృష్ణ, గణేష్, విజయ్, అఖిల్, సుధీర్, తదితరులు శాలువా కప్పి సన్మానించడం జరిగినది.

## మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆషాడ బోనాలు



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :**సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆదివారం ఆషాడ మాసం సందర్భంగా మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కోట మైసమ్మ అమ్మవారికి బోనాలు మొక్కులు సమర్పించారు. డప్పు చప్పులతో ఊరేగింపుగా అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా గజ్వేల్ మేరు సంఘం అధ్యక్షుడు బిస్కిన్ బాబు మాట్లాడుతూ ఆషాడం మాసం సందర్భంగా మేరు సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం సంతోషంగా ఉందని,సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారని,అదే విధంగా బోనాల పండుగకు విచ్చేసినటువంటి అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ భవాని,సోమ వెంకటేశం,మేరు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**- రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి**



**తెలంగాణ వీణ/జడ్చర్ల టౌన్,జూలై21:** గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు.అదేవిధంగా అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి కోరారు.నిరంతరం వర్షాలు కురుస్తున్న సందర్భంగా పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా శిధిలావస్థలో నివాసం ఉంటున్న కూలిపోయే పరిస్థితి లో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి సూచించారు.చెరువులు కుంటలులలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నీటి ప్రవాహం ఉన్నచోట రాకపోకలపై దృష్టి సారించాలి అని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫర్ ఉన్నచోట జాగ్రత్తగా వహించాలని కోరారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**- ఒక కారు,రూ.17,700 నగదు స్వాధీనం**



**తెలంగాణ వీణ/నెల్లికుదురు,జూలై21:** పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి పలువురిని అదుపులోనికి తీసుకున్న సంఘటన జరిగినది.ఎస్సై రమేష్ బాబు కథనం ప్రకారం ఆదివారం నెల్లికుదురు మండలం కాచికల్ గ్రామ శివారు ముత్యాలు ఇటుక బట్టీల వద్ద డబ్బులు పందెంగా పేకాట ఆడుతున్న చల్ల ముత్యాలు,చల్ల వెంకన్న,చల్ల మరేష్,బత్తుల కృష్ణ,గుంజే శ్రీను,తుర్క శ్రీను,బుజ్జి బాబు లను దాడి చేసి అదుపులోనికి తీసుకోవటం జరిగిందన్నారు.వారినుండి 17,700 నగదు, 51 పెకలు, 2బండ్లు, 1 కారును నీ సిజ్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ... అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన గుడుంబా తయారుచేసిన విక్రయించిన గంజాయి రవాణా దారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ప్రభుత్వ సలహాదారుగా కేకే నియామకంపై బాస్కుల కొమురయ్య హర్షం



**తెలంగాణ వీణ/లాలాపేట:** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా మాజీ ఎంపి కే కేశవరావు నియామకంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సబ్బండ కులాల జాతీయ ఐఖ్యవేధిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బాస్కుల కొమురయ్య తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన సంఘం నేతలు నర్సింగ రావు, భద్రయ్య. బాస్కుల కిరణ్కుమార్ తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ కేకేకు ఈ అవకాశం కల్పించిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవలే సెక్రటేరియట్లో బాధ్యతలు స్వీకరించిన కేశవరావుకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజావ్యవహారాలు పరిష్కరించే విషయంలో ప్రజాపాలన ప్రభుత్వంలో అనుభవజ్ఞులైన కేశవరావు లాంటి సీనియర్ నాయకుల సలహాలు ఎంతోగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.



సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల సందర్భంగా ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో అమ్మవారి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ .. కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ,అమ్మవారి ఆశీస్సులు అందరికి ఉండాలని అన్నారు.కార్యక్రమంలో బల్వంత్ రెడ్డి, సంతోష్ యాదవ్,నాగినేని సరిత, శ్యామ్‌లు పాల్గొన్నారు.

– తెలంగాణ వీణ/కంటోన్మెంట్

## ఇక బీడి పెన్షన్లు పెంచేది లేదు

**- గత ప్రభుత్వ కటాప్ డేట్ ఎత్తివేసే నిర్ణయం**

**- లక్షల దరఖాస్తులకు మోక్షం లేనట్టేనా...?**

**తెలంగాణా వీణ, హైదారాబాద్:** 2014 ఫిబ్రవరి 28 లోపు పీ ఎఫ్ ఉన్నవారికి మాత్రమే జీవన బృతిని వర్తింప జేశారు.కానీ కే సి ఆర్ సర్కార్ అప్పట్లో దీన్ని ఎత్తివేస్తూ పీ ఎఫ్ నంబర్ ఉంటే చాలు అందరికీ జీవన బృతి అని ప్రకటించింది.జీవో కూడా ఇచ్చింది.కానీ బీడి కార్మి లకు జీవన భృతి కింద ఇచ్చే ఆసరా పెన్షన్ల పై సర్కార్ యు టర్న్ తీసుకుంది.పీ ఎఫ్ కటాట్ డేట్ ఎత్తివేత విషయంలో సర్కార్ నో చెప్పేసింది.గత ప్రభుత్వం ఈ కటాఫ్ డేట్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంది.దీంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్ష దాకా కొత్త దరఖాస్తులు వచ్చాయి.ఇవన్నీ ఇప్పుడు జిల్లాల వారీగా కలెక్టర్ల వద్ద ఉన్నాయి.వీటిపై సర్కార్ యు టర్న్ తీసుకుంది.దీంతో వీటికి ఇక మోక్షం లేనట్టే.ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఆరు లక్షల మందివరకు బీడి కార్మికులకు ఆసరా పెన్షన్ లభిస్తుంది.ఇదే భారంగా ప్రభుత్వం భావిస్తుంది.

## సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన....



**తెలంగాణవీణ, కీసర:** నాగారం మున్సిపల్ పరిధిలోని 16 వార్డు నేతాజీనగర్ కాలనీలో రూ. 19.50 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఛైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రజలకు కావల్సిన మౌళిక వసతులును మెరుగుపర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు , వీధిదీపాల వంటి సదుపాయాలను కల్పించేందుకు తగిన నిధులు వెచ్చించి పలు పనులను ప్రారంభిచామని తెలిపారు. కార్యక్రమములో వైస్ చైర్మన్ బండారిమల్లేశ్‌లతోపాటు కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్లో ఆగస్టు 4న బోనాలు ఉత్సవాలు...

**- ఆలయ కమిటీ అధ్యక్షుడు మోహన్ యాదవ్**



**తెలంగాణ వీణ,మల్కాజ్గిరి:** మౌలాలి హనుమాన్ నగర్ లో ఆగస్ట్ 4వ తారీఖున బోనాలు పండుగ. నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు మోహన్ యాదవ్ తెలిపారు ఆదివారం మౌలాలి డివిజన్ హనుమాన్ నగర్లో నల్ల పోచమ్మ దేవాలయ ఆలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు.దేవాలయ కమిటీ సభ్యులు బిక్షపతి, సురేష్, రాజు, శ్రావణ్, క్రాంతి ,జనార్ధన్, శేఖర్ ,సతీష్ వేణు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయ గురువు వాసుదేవరావు దంపతులకు సత్కారం

**తెలంగాణవీణ,మల్కాజ్గిరి:** వ్యాస పౌర్ణమి శుభ సందర్భంగా ఆదివారం మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తనకు అత్యంత రాజకీయ గురువురైన వాసుదేవరావు స్వగృహానికి వెళ్లి వాసుదేవరావు దంపతులను కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ సత్కరించి గౌరవించారు ఈ శుభ కార్యక్రమంలో మల్కాజ్గిరి బిజెపి సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్, డివిజన్ బిజెపి అధ్యక్షులు అనిపెద్ది సాయిబాబా , బిజెపి నేతలు పాల్గొని వారి గురు దంపతుల దివ్య ఆశీస్సులు పొందారు.



# ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**● తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సీఎం రేవంత్ రెడ్డి సిఎస్ శాంతకుమారిలకు విజ్ఞప్తి**



**తెలంగాణా వీణ/హుజూరాబాద్ జులై21:** కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి ప్రభుత్వ ఉద్యోగుల చెందాతో కూడిన ఆరోగ్య పథకాన్ని వెంటనే ప్రవేశపెట్టి అమలు చేయాలి బకాయిబడ్డ కరువు భత్యం డీఏలను వెంటనే మంజూరు చేయాలి అని తెలంగాణ బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి ఉద్యోగ పెన్షన్లకు ఆదాయం పన్ను పరిమితిని పెంచేటట్ల కేంద్ర ప్రభుత్వం పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి అమలైనట్టు చూడాలి తెలంగాణ బాబా సాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో కి హెచ్వోడీల నుండి 12.5,శాతం కోట అమలు చేసి ఉద్యోగులను పంపాలి 317 జీవోలోని లోపాలను సవరించి పి ఓ 20 18 తో భవిష్యత్ ఉద్యోగ నియామకాలకు వర్తించినట్లు చర్యలు తీసుకోవాలి పాత ఉద్యోగులకు పాత సీనియార్టీని కొనసాగించాలి ఇంటిరియర్ రిలీఫ్ ను అయిదు శాతం నుండి 20 శాతం పెంచాలి నూతన జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో నూతన కేడర్స్ స్ట్రెంత్ ను పాత జిల్లాలలో ఉన్న విధంగా అదనపు క్యాడర్ స్ట్రెంతును మంజూరు చేయాలి రంగారెడ్డి కలెక్టరేట్ ఉద్యోగులకు పూర్వపు విధముగా 24% ఇంటి అద్దె మంజూరు చేయాలి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రస్థాయిలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలి పాత పిఆర్సి లోని పెండింగ్ బిల్లులను చేసుకోవడానికి గడువు 31 మార్చ్ 20 23 నాకు పొడిగించి 31 మార్చ్ 2026 వరకు చేసుకోవడానికి ట్రెజరీ శాఖకు అనుమతిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయాలి మెడికల్ రియంబర్మెస్మెంట్ అనుమతిని 31 మార్చ్ 2024 నుండి 31 మార్చ్ 2026, వరకు పొడిగించాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో మెడికల్ ఇన్వాలిడేషన్ కమిటీలను ఏర్పాటు చేసి కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి పదవి విరమణ చేసిన ఉద్యోగులను తిరిగి వీధులలోనికి తీసుకోకూడదు తద్వారా ప్రమోషన్లను రాక ఎప్పుడు ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇబ్బంది ఏర్పడుతుంది ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగుల మీద కక్ష సాధింపు చేస్తూ అక్రమ కేసులను అక్రమ ఆస్తుల పేరిట నమోదు వలన ప్రభుత్వ ఉద్యోగులు జీవ మనస్థాపానికి గురి అవుతున్నారు ఈ సమస్యలన్నిటినీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయడానికి ముందుకు రావాలని కాంగ్రెస్ కావాలని ప్రజలు నిరుద్యోగులు ఉద్యోగులు ప్రతి ఒక్కరూ కోరుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కనుక ఎన్నో సమస్యలు ఎన్నో రకాల పరిష్కారం చేస్తున్న మన తెలంగాణ ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారి మరియు క్యాబినెట్ మంత్రులు చొరవ తీసుకొని ఈ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

# వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వ సహాయం అందాలి

**● వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





**తెలంగాణా వీణ/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూలై 21:** ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మరియు ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి అశ్వరావుపేట మండలం పెదవాగు ప్రాజెక్టు గండి ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం గుమ్మడవెల్లి గ్రామంలో వరదల వల్ల దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి, అక్కడ ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. మండలంలో వరద తాకిడి వల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సహాయక చర్యలుచేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. అనంతరం దమ్మపేట మండలం కొత్తూరు గ్రామం లో గల గిరిజన మహిళా డిగ్రీ కళాశాల లో ఇరిగేషన్, రెవెన్యూ,పంచాయతీ, విద్యుత్, వైద్యం, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఐటీడీఏ మరియు పోలీస్ అధికారుల తో వరద వల్ల జరిగిన పంట నష్టం మరియు తర్వాత తీసుకో వలసినచర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందు గా నీటి పారుదల శాఖ అధికారులను గండి పడటానికి గల కారణాలను వారు తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ ఈ ఈ ని ప్రాజెక్టుని ఎప్పుడూ తనిఖీ చేశారు అని ప్రశ్నించగా జూన్ నెలలో చేశామని సమాధానం ఇచ్చారు. జులైలో ఎందుకు నిర్వహించలేదని ఆగ్రహించారు. వరదను ముందుగా అంచనా వేసి గేట్లను తెరిచి ఉంటే నష్టం వాటిల్లేదు కాదని తెలిపారు.ప్రాజెక్టు గండి పడటానికి గల కారణాలనుసమగ్ర విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలనికలెక్టర్ ను కోరారు. రెవెన్యూ అధికారులను వరదలు అనంతరం తీసుకున్న చర్యలు పై వివరణ అడగగా ఆర్డిఓ కొత్తగూడెం మాట్లాడుతూ వరద గురి అయిన గుమ్మడవల్లి, కొత్తూరు, ఆనంతారం గ్రామాలలోని 70 కుటుంబాలకు చెందిన 250 మందికి పునరావాసం కల్పించామని తెలిపారు. కుటుంబానికి పది కేజీల బియ్యం, కందిపప్పు మంచి నూనె ప్యాకెట్, కూరగాయలు ఈరోజు సాయంత్రం లోపల అందజేయాలని మంత్రి ఆదేశించారు.జిల్లా పంచాయతీ అధికారితో మండలంలోని అన్ని గ్రామాలలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, బ్లీచింగ్, ఫాగింగ్ మరియు శానిటేషన్, సురక్షిత మంచినీరు అందించాలని. వరదల అనంతరం అంటూ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలని మంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖ వారితో మాట్లాడుతూ అన్ని గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ సరఫరా పునరుద్ధించాలని ఆదేశించారు. వైద్యశాఖ అధికారులతో మాట్లాడుతూ వరదల అనంతరం గ్రామాలలో ప్రజలు విష జ్వరాల బారిన పడతారని, ప్రతి గ్రామంలో ఏఎన్ఎంలు, అంగన్వాడి ఆశాలతో ఇంటింటికి సర్వే చేయించి ప్రజల ఆరోగ్యాలు తెలుసుకోవాలని ప్రజల ఆరోగ్యం బాధ్యత ప్రభుత్వ వైద్యుల దేనని, అదనంగా సిబ్బంది,వాహనం అవసరమైతే జిల్లా కలెక్టర్ గారికి ప్రతిపాదన పంపాలని ప్రజల ఆరోగ్యం పట్ల ఎటువంటిది నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. వైద్య మరియు పంచాయతీ శాఖ సమన్వయంతో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ మరియు. రోడ్లు భవనాల ఇంజనీర్లతో మాట్లాడుతూ వరద వల్ల తెగిపోయిన రోడ్లు, ఓవర్ బ్రిడ్జిలు వద్ద జరిగిన డ్యామేజీ కి ముందుగా గ్రావెల్ పోసి ప్రజారావాణా కి ఇబ్బంది కలగకుండ చూడాలన్నారు. వర్షాలు తగ్గాక శాశ్వత ప్రాతిపదికన రోడ్డు రిపేరు చేయొచ్చు అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో శిథిలావస్థ లో వున్న భవనాలు గుర్తించి వెంటనే అట్టి భవనాలను కూల్చివేయాలన్నారు. ప్రత్యామ్నాయంగా వాటి స్థానంలో తాత్కాలికంగా షెడ్లు లేదా వేరే భవనంలోనికి పాఠశాలలు మార్చాలని విద్యార్థులకు రక్షణ కల్పించాలన్నారు.వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో మంత్రి మాట్లాడుతూ వరద వల్ల అశ్వరావుపేట మండలంలోని వరి పొలాలు ఎంత మేరకు నష్టపోయాయో సర్వే సిద్ధం చేయాలన్నారు, పత్తి పొలాలకు, ఆయిల్ ఫామ్ తోటలలో ఎంతవరకు ఎంత మేరకు ఇసుక మేటలు పేరుకు పోయాయో తనిఖీ చేయాలన్నారు. నష్టపోయిన రైతులు తదుపరి ఏ పంట వేయాలి అనుకున్నారో తెలుసుకుని వారికి తగిన విత్తనాలు అందజేయాలన్నారు.నష్టపోయిన రైతులు అందరికీ సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పూర్తి నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ కి సమర్పిస్తే అట్టి నివేదికలను ప్రభుత్వానికి పంపి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతు కి ప్రభుత్వ సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు.అశ్వారావు పేట పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ వారందరూ ప్రతి గ్రామానికి వెళ్లి గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుని జిల్లా కలెక్టర్, మరియు ఎస్పీ గారికి తెలియజేయాలని,విధి నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, వర్షాకాలం పూర్తి అయ్యేవరకు జిల్లా యంత్రాంగం అందరూ తమ తమ కార్య స్థానంలో ఉండి చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పెదవాగు ఘటన చాలా బాధాకరమని దీనివల్ల చాలా ఆస్తి నష్టం తో పాటు గ్రామాల్లో పేదలు చాలా ఇబ్బందికర పరిస్థితులను తెలిపారు. అదృష్టవశాత్తు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగకుండా చూడగలిగామని,ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. వరద ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న రైతులు అందరిని ప్రభుత్వం అన్ని విధాలుగామంత్రి తెలిపారు. కొత్తూరు గ్రామంలో విద్యుత్ ఘాతుకంతో మృతి చెందిన వేణు మురళి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. పెద్దవాగు ఉమ్మడి రాష్ట్రానికి చెందినది కాబట్టి రెండు రాష్ట్రాలు నిధులు ఇవ్వాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి రాబోయే సీజన్లో ఇప్పుడు ఉన్న వరద కు తగ్గట్టుగా పటిష్టమైన డిజైన్ తో శాశ్వత ప్రతిపాదిక పైన ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని మూడు గేట్లు అదనంగా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సెలవులపై వెళ్లరాదని, అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఇరిగేషన్ సి ఈ ఏ.శ్రీనివాసరెడ్డి రెడ్డి, ఎస్పీ ఎస్ శ్రీనివాస రెడ్డి,కొత్తగూడెం ఆర్డీవో మధు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఎన్పీడీసీఎల్ ఎస్సీ బికం సింగ్, అశ్వరావుపేట తాసిల్దార్, డీఎస్పీ పాల్వంచ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## రుణమాఫీతో అన్నదాతల ఆనందం..

**● పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్**




**తెలంగాణా వీణ,ఆత్మకూర్, జూలై21:** తెలంగాణ రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది చేస్తుందని,రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడమే చక్కటి ఉదాహరణ అని ఆత్మకూర్ పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు.ఆదివారం రవీందర్ గౌడ్ ఓ ప్రకటనలో మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిందని అభినందనలు తెలియజేశారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి,వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డిలు రైతుల పట్ల కృత నిశ్చయంతో ఉండి ఏ ఆపద వచ్చినా మీకు మేము ఉన్నామంటూ రైతుల వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను పరిష్కరించడం అభినందనీయమన్నారు.నాడు వరంగల్ డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు జిల్లాలోని అన్ని పిఏసిఎస్ చైర్మన్లు రైతులకు రుణాలు కావాలని అడిగిందే తడవుగా ప్రతి రైతుకు రుణం అందించే విధంగా రుణాలు జారీ చేశారని అవన్నీ నేడు రుణమాఫీ ద్వారా రైతుల ఖాతాలో పడ్డాయని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మార్నేని రవీందర్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ జరిగిందని దీంతో రైతులు ఆనందం వెలిబుస్తున్నారని తెలిపారు.రుణమాఫీ పొందిన రైతులతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా డిసీసీబీ బ్యాంకులో రైతు రుణాలు పొందవచ్చని సూచించారు

## టీ హబ్‌ను సందర్శించిన ఎన్ఈసీ కంపెనీ ప్రతినిధులు



**తెలంగాణ వీణ,హైదరాబాద్ :** స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ప్రముఖ టెక్నాలజీ కంపెనీ ఎన్ఈసీతో కలిసి పనిచేస్తామని టీ హబ్ సీఈఓ ఎం.ఎస్.రావు తెలిపారు. ఎన్ఈసీ నెట్‌వర్స్ అండ్ సిస్టం ఇంటిగ్రేషన్ కార్పొరేషన్ సీనియర్ మేనేజర్ టెట్సూ ఓకుడ టీ హబ్‌ను సందర్శించి స్టార్టప్ కార్యకలాపాలపై చర్చించారని తెలిపారు.టెక్నాలజీ స్టార్టప్ ఇంక్యుబేటర్‌గా ఉన్న టీ హబ్ సరికొత్త టెక్నాలజీలను స్టార్టప్‌లకు ఉపయోగపడేలా ఆయా పరిశ్రమలకు చెందిన నిపుణులతో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోందని, అదేవిధంగా జపాన్‌కు చెందిన కంపెనీ టీహబ్‌తో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉందన్నారు. ఎన్ఈసీ అనుబంధ సంస్థగా ఉన్న ఎన్ఈఎస్ఐసీ సంస్థ టెలికమ్యూనికేషన్స్, ఐసీటీ, ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌ను అందించడంతో ఎంతో అనుభవం ఉందని, అలాంటి సంస్థలతో కలిసి పనిచేయడం ద్వారా స్టార్టప్‌లకు ఎంతో మద్దతు లభిస్తుందన్నారు.

# వీధి కుక్కల బారి నుంచి కాపాడాలంటూ చిన్నారుల నిరసన...

- పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు....
- కొంపల్లి కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి...
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు...
- మా ప్రాణాలకు భరోసా ఏదంటూ ప్రకార్డులతో చిన్నారులు

**తెలంగాణవీణ,హైదరాబాద్:** వీధి కుక్కల బారి నుంచి తమను కాపాడలంటూ హైదరాబాద్ కుత్బుల్లాపూర్ లోని పలు కాలనీల చిన్నారులు పేట్ బషీరాబాద్ పోలీసులను ఆశ్రయించారు.రేవంత్ అంకుల్.. కమిషనర్ అంకుల్..మమ్మల్ని కుక్కల నుంచి కాపాడండి అంటూ కార్డుల తో ప్రదర్శనగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కొంపల్లి మున్సిపాలిటీ ఎన్సీఎల్ కాలనీలో తరచుగా వీధి కుక్కల దాడులు చేయడం వల్ల పలువురు తీవ్ర గాయాలు అవటమే కాకుండా మరికొందరు అవయవాలు సైతం కోల్పోయారని ఈ అంశంపై అనేకమార్లు కొంపల్లి మున్సిపాలిటీలో ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదంటూ ఆరోపిస్తూ ఎన్సీఎల్ కాలనీవాసులు ఆ





కాలనీ చిన్నారులు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్కు వచ్చి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన కొంపల్లి కమిషనర్ నిర్లక్ష్యంగా వహిస్తున్నారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిస్తున్నాయనీ, పిల్లలను బయటకు పంపించాలంటేనే భయంగా ఉందనీ చిన్నారులు తల్లిందండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. గత రెండేళ్లుగా ఇక్కడి వీధి కుక్కల బారీన పడుతున్నామని అధికారులకు మెరపెట్టుకున్నా ప్రయోజనం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధికుక్కల సమస్యలను పరిష్కారించాలని చిన్నారులతో పాటు స్థానిక కాలనీల వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రోజంతా వాన... తడిసి ముద్దైన రాష్ట్రం

- స్తంభించిన జల జీవనం
- చెరువులు కుంటలకు జల కల

**తెలంగాణా వీణ, హైదరాబాద్:** గురువారం నుండి మొదలైన ఎడ తెరిపి లేకుంటా కురుస్తున్నా వర్షం రాష్ట్రాన్నే అతలాకుతలం చేసింది.శనివారం కూడా ఉదయం నుండి ఎడ తెరిపి లేకుండా వర్షాలు కురిశాయి.హైదారాబాద్ మహా నగరం లో వర్షాలు కురవడం తో ప్రజలు బయటకు రాలే ని పరిస్థితి నెలకొంది. హుస్సేన్ సాగర్ పూర్తి నీటి మట్టం 512.41 అడుగులు కాగా513.41 అడుగులు చేరింది.ఉమ్మడి మెదక్ రంగారెడ్డి జిల్లాలో ఉదయం నుండి రాత్రి వరకు చినుకులు వచ్చాయి.చాల చోట్ల రెండు సెంటీ మీటర్ లకు పైనే వర్షం కురిసింది.ఉమ్మడి నిజామాబాద్ ఆదిలాబాద్ నల్గొండ జిల్లాల్లో విరామం లేకుండా వర్షం పడింది.ములుగు జిల్లాలో భారీ వరద రావడం తో గోదావరి నీటి మట్టం పెరుగుతుంది.ఏటూరు నాగారం.మంగపేట కన్నాయిగూడ తాడ్వాయి మండలాల్లో అటవీ గ్రామాలకు రాక పోకలు నిలిచి పోయాయి.ఆసిఫాబాద్ జిల్లాలో ప్రాణహిత పెద్దవాగు నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మహబూబా బాద్ జిల్లాలో గార్ల పాతశాల వాగు రాంపురం బ్రిడ్జి పై ఉధృతంగా ప్రవహిస్తుంది.మంచిర్యాల జిల్లాలో గోదావరి ప్రాణహిత నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.వెన్నెల మండలం ఎర్రవాగు ఉధృతితో ఆరు గ్రామాల వారి రాక పోకల కు అంతరాయం ఏర్పడింది.సోమవారం కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వికారాబాద్ సంగారెడ్డి నిర్మల్ ఆసిఫాబాద్ నిజామాబాద్ సంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదారాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వరి నాట్లు పూర్తవుతున్న నిజామాబాద్ జిల్లా కామారెడ్డి బోధన్ ఆర్మూర్ బాన్సువాడ ఎల్లారెడ్డి మండలాల్లో ఎడ తెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి.

# ధర్మపురి కాలనీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి పర్వదినాన కార్పొరేటర్ బన్నాల ప్రత్యేక పూజలు


**తెలంగాణ వీణ,ఉప్పల్:** చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణిమి ప్రత్యేక పర్వదినాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ ప్రజలకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయంలో గత 25 సంవత్సరాల నుంచి గురుపూర్ణిమ పండగ సంబరాలు



ఎంతో అంగరంగా వైభవంగా చేస్తున్న ఆలయ కమిటీ అధ్యక్షులు మధుకర్ రెడ్డికి,, వారి కమిటీ సభ్యులు మాణిక్ ప్రభు,వేణు గోపాల్ , రత్నవేలు, ప్రకాష్, సురేందర్ గౌడ్, శ్రీనివాస్ గారికి అభినందనలు తెలిపారు. అనంతరం సుమారు 2000 మంది భక్తులకి అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కౌకొండ జగన్ , ముద్దం శ్రీనివాస్, ఫోటో బాలు,బింగి శ్రీనివాస్, బాలు ,శ్యామ్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలి : వినోద్ కుమార్

**తెలంగాణ వీణ,హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులకు జాతీయ హెూదా ఇవ్వాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయించడమే కాకుండా ఖాజీపేట్ రైల్వేకోచ్ ప్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నవోదయ విద్యాలయాలు మంజూరు చేయాలి.మోదీ మిత్రపక్షాలపై ఆధారపడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలపై గత పదేళ్ల కాలంలో దృష్టి పెట్టడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈసారి తెలుగుదేశం పార్టీ పై ఆధారపడి మోదీ కేంద్ర ప్రభుత్వం నడపాల్సి వస్తుంది. కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొస్తాతీరంలో రూ0వేల కోట్లతో పెట్రో కెమికల్ ప్రాజెక్టుకు క్లియరెన్స్ వచ్చినట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎం చంద్రబాబు నాయుడు కొంత మేరకు నిధుల కేటాయింపులు చేసుకుంటున్నట్లు తెలుస్తోందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రెండు జాతీయ పార్టీల నుంచి బీజేపీ 8, కాంగ్రెస్ 8, ఎంఐఎం 1పార్లమెంట్ స్థానాలు గెలిచాయి. ఈ నేపథ్యంలో ఆయా ఎంపీలు రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్ ఎంపీలుగా తాము ఉన్నప్పుడు చాలా అంశాలను పార్లమెంట్లో లేవనెత్తి రాష్ట్రానికి రావాల్సినవి సాధించుకున్నామని పేర్కొన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు గత 15 రోజుల నుంచి



కేంద్రానికి ఎలాంటి వినతిపత్రాలు ఇవ్వలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభానికి ఒక రోజు మాత్రమే సమయం ఉంది. బీజేపీ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ఈటెల రాజేందర్, డీకే. అరుణ నేడు, రేపు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టల విషయంలో కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు.

# గురుపౌర్ణమి పూజలో పాల్గొన్న మంత్రి సీతక్క




**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** గురుపౌర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని భాగ్యనగర్ కాలనీ శ్రీ సాయి బాబాను దర్శించుకున్న మంత్రి ధనసరి అనసూయ సీతక్క,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, హైదరనగర్ డివిజన్ భాగ్యనగర్ కాలనీలోని శ్రీ షిరిడీ సాయి బాబా ఆలయంలో, పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ,ధనసరి అనసూయ సీతక్క,మంత్రి తో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, మరియు హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్,ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,నల్ల సంజీవ రెడ్డి,బలింగ్ యాదగిరి గౌడ్,వీరేందర్ గౌడ్,సాయి బాబా గారు,హరిప్రసాద్, రామాంజనేయ రెడ్డి,నందమూరి ప్రసాద్,రాజేష్,జీవి రెడ్డి,కృష్ణ వేణి,శ్రీదేవి,శిరీష సత్తుర్ తదితరులు పాల్గొన్నారు.

# బాబా సేవలో ఎంపి ఈటెల రాజేందర్





**తెలంగాణవీణ - కూకట్ పల్లి...** భక్తిశ్రద్ధలతో వైభవంగా గురు పౌర్ణమి ఉత్సవాలు నిర్వహించారు, కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని చిత్తరమ్మ ఆలయం వద్ద ఉన్న శ్రీ శిరిడి సాయినాధుని మందిరంలో, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో, అంగరంగ వైభవంగా జరిగిన గురు పౌర్ణమి ఉత్సవాలు, గురు పౌర్ణమి ఉత్సవాల సందర్భంగా, నిర్వహిస్తున్న పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని సాయిబాబా సన్నిధిలో సేవ చేసుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్షణపల్లి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి ఉత్సవం

**తెలంగాణ వీణ/కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజవర్గంలోని 129 డివిజన్ షాపూర్ నగర్ లో శ్రీ సాయిబాబా దేవాలయం లో గురుపౌర్ణమి మహెూత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం అన్నదాన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త ముద్దపురం మీనా రమేష్ గౌడ్, ప్రధాన అర్చకుడు కృష్ణ అర్చకులు తెల్లవారుజామునే స్వామివారికి ప్రత్యక్ష పూజా కార్యక్రమాలు అభిషేకాలు, ఆలయ ధర్మకర్తలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి రోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు అదేవిధంగా ఈ సంవత్సరం కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



తెలంగాణ వీణ
జనరల్
సోమవారం 22 జూలై 2024

## రూ.2లక్షల ఏక కాల రైతు రుణమాఫీ రైతుల ఆనందం



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** రైతు సంక్షేమనికి వికాసానికి కట్టుబడి వున్నా ప్రజా ప్రభుత్వం ధ్వారా మా కుటుంబానికి రైతు రుణ మాఫీ, 2024 సంవత్సరం క్రింద మాఫీ చేయడం జరిగి నది, గౌరవ మాన్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గౌరవ ప్రభుత్వ విప్ మన ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య కి , మన యాదగిరిగుట్ట గౌరవ మున్సిపల్ చెర్మన్ సుధా హేమందర్ గౌడ్, స్థానిక మున్సిపల్ 8 వ వార్డ్ కౌన్సలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్ కి, మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నికి, కృతజ్ఞతలు, ధన్యవాదములు, గురు పౌర్ణమి శుభాకాంక్షలు. ముక్కెర్ల శ్రీశైలం యాదవ్, న్యూ గుండ్లపల్లి , యాదగిరిగుట్ట, 8 వ వార్డ్

## మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల



**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** తెలంగాణ గౌడ్ సంఘం అధ్యక్షులు, పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన, సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరవడం జరిగింది.ఈ కార్యక్రమానికి 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై పెద్దలందరిని మర్యాదపూర్వకంగా కలిసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, , బి.సి సీనియర్ నాయకులు ఎమ్.విఠల్, నాగేషగౌడ్, పోశెట్టిగౌడ్, సంతోష్ బిరాదర్ తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల సందర్భంగా ఆదివారం అమ్మవారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి దర్శించుకున్న కంటోన్మెంట్ శాసన సభ్యులు శ్రీ గణేష్ .ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కోరుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో,మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్,ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ,సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కోట నీలిమలు పాల్గొన్నారు.

– తెలంగాణ వీణ/ కంటోన్మెంట్

## షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**తెలంగాణవీణ – కూకట్ పల్లి...**కే పి హెచ్ బీ గోకుల్ చౌరస్తా లో ఒక ప్రైవేట్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా, వికారాబాద్ శాసన సభ్యులు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి ఇన్చార్జ్ జగదీష్ గౌడ్, కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి లు పాల్గొన్నారు, మాల్ ప్రారంభోత్సవం సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు. దిండి అరవింద్ రెడ్డి .ప్రసాద్ తన్నీరు. మేకల మైకల్. లుంగీ రాజు. రాజు ముదిరాజ్. చిటకూరు కృష్ణ రాజు దగ్గడు. శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆవాలతో గురుదేవుని అద్భుత చిత్రం రూపొందించి గురుభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:**గురుపౌర్ణమి పురస్కరించుకొని గురుదేవుని చిత్రాన్ని ఆవాల గింజలను ఉపయోగించి అత్యద్భుతంగా రూపొందించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన గురుదేవులకు అంకితమిచ్చి తన గురుభక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు




జన్మనిస్తే, జ్ఞాన భిక్షతో పునర్జన్మనిచ్చి జీవితానికి సార్థకత నిచ్చే గురువన్నారు. అజ్ఞానమనే చీకటివల్ల మూసుకుపోయిన కళ్ళను జ్ఞానమనే వెలుగులోకి ప్రకశింపజేసే అతనే గురువన్నారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థను బీటుకూరి రాఘవాచార్యులు ఆశీషులతో ప్రారంభించానన్నారు. నేడు రామకోటి సంస్థ ద్వారా లక్షల మంది భక్తులు ప్రతిరోజూ రామ నామాన్ని లిఖిస్తున్నారంటే దానికి మూల కారణం గురువే అన్నారు.

# అంగనవాడీలను ప్లేస్కూళ్ళుగా మార్చే ప్రభుత్వ ప్రతిపాదనను విరమించుకోవాలి

**– డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :**అంగనవాడీ లను ప్లేస్కూళ్ళుగా మార్చి మూడవ తరగతి వరకు అక్కడే చదువుకొవాలనే ప్రభుత్వ ప్రతిపాదన వల్ల ప్రథమిక పాఠశాలలు తీవ్రంగా నష్టపొయే ప్రమాదమున్నదని ఆదివారం నాడు ఒక ప్రకటనలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అవేదనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక వైపు ప్రభుత్వ పాఠశాలలో నర్సరి,ఎల్ కేజి,యూకేజి(ప్రీప్రైమరీ) లేకపోవడం వలన ప్రభుత్వ పాఠశాలలో విద్యర్థులు ఎటా తగ్గుతున్నారన్నారు. ఉన్న ఊళ్ళోనే చదువుకుంటే సౌకర్యవంతంగా ఉంటది గనుక ప్లే స్కూళ్ళ తరహాలో అంగనవాడీ లను తీర్చిదిద్దుతా అక్కడే ఒక టీచర్ ను కేటాయించి మూడవ తరగతి వరకు అక్కడే చదువుకొని నాలుగవ తరగతి నుండి 12 వ తరగతి వరకు సెమీ రెసిడెన్షియల్ స్కూళ్ళ తరహాలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం లో ప్రకటించడం పట్ల ప్రభుత్వ ప్రథమిక పాఠశాలల పరిస్థితి అగమ్యగొచరంగా మారే ప్రమాదమున్నదన్నారు. ముఖ్యంగా అంగనవాడీ లకు విద్యాశాఖతో సంబంధం లేదు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ చెల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ ( ఐసిడి ఎస్) పథకం కింద అంగనవాడీ లు పనిచేస్తూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ పరిదిలో ఉంటాయి గనుక బొదనకొసం ఉపాద్యాయులను విద్యాశాఖకు సంబంధం లేని స్త్రీ శిశు సంక్షేమ శాఖకు ఎలా పంపుతారొ అనేదాని పైన స్పష్టత రావల్సి ఉన్నది.ఈ విదానం గనుక అమలైతే పిల్లల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు వెళ్ళె అవాకశాలున్నయి దినివలన పెద,మద్యతరగతి పిల్లల పరిస్థితి అద్వానంగా మారే ప్రమాదమున్నదన్నారు. ఈ ప్రతిపాదనను విరమించుకొవాలని కొరుతున్నాం.ఈ కార్యక్రమం



లో రాజు,బాను తదితరులు పాల్గొన్నారు.

# పెదవాగు కొట్టుకుపోవడంపై ఎన్డీఎస్ఏ సీరియస్.. నలుగురు అధికారులకు మెమోలు

**తెలంగాణ వీణ/అశ్వారావుపేట:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెదవాగు కొట్టుకుపోవడంపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. వర్షాకాలానికి ముందు పెదవాగు ప్రాజెక్టు స్థితిగతులు ఏంటి అనే వివరాలను తనిఖీలు చేశారా? పెదవాగుకు సంబంధించిన సమగ్ర వివరాలు, ప్రాజెక్టు పూర్తిగా కొట్టుకోవడానికి గల కారణాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన నలుగురికి మెమోలు జారీ చేసింది.పెదవాగు ప్రాజెక్టు పరిధిలో 30 మంది పనిచేయాల్సి ఉండగా.. కేవలం 10 మంది మాత్రమే పనిచేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యం వహించిన ఈఈ సురేశ్‌కుమార్, డీఈఈ కృష్ణ, ఏఈఈ కృష్ణతో పాటు మరో అధికారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ సెక్రటరీకి భద్రాద్రి జిల్లా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి లేఖ రాశారు.**అసలేం జరిగిందంటే..** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల అంతులేని నిర్లక్ష్యం కారణంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెదవాగు ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు అపారనష్టం వాటిల్లింది. దశాబ్దాల చరిత్ర కలిగిన పెదవాగు ప్రాజెక్టు పరిధిలో 16,500 ఎకరాల ఆయకట్టు ఉండగా సుమారు 14 వేల ఎకరాలు ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉన్నది. తెలంగాణ ఏర్పాటు తరువాత ఈ ప్రాజెక్టును



కేంద్ర ప్రభుత్వ పరిధిలోని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు అప్పగించారు.ఆయకట్టు దామాషా ప్రకారం ప్రాజెక్టు నిర్వహణ, పర్యవేక్షణ వంటి వ్యయంలో 80 శాతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 20 శాతం తెలంగాణ ప్రభుత్వం భరించాలని నిర్ణయించారు. ప్రాజెక్టు హెడ్‌వర్క్ తెలంగాణ పరిధిలో ఉండటంతో వీటి పర్యవేక్షణ తెలంగాణ జలవనరులశాఖ అధికారులు చూస్తున్నారు. అసలు విషయానికొస్తే.. ఆంధ్రప్రదేశ్ ఎగువ ప్రాంతంలో కొద్దిరోజులుగా భారీగా వర్షాలు కురుస్తుండటంతో నీరు ప్రాజెక్టులోకి చేరి ఆనకట్టకు మూడుచోట్ల గండిపడింది.అధికారులు సరైన అంచనా వేసి ముందే నీటి విడుదల చేసి ఉంటే ప్రమాదం తప్పేది. కానీ అలా జరగకపోవడంతో వేలాది ఎకరాల పంట నీట మునిగింది. పొలాల నిండా ఇసుకమేట వేసింది. దాన్ని తొలగించడానికి ఎకరానికి రూ.30 వేల వరకు ఖర్చు అవుతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. 20 శాతమే వాటా కలిగినప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1.20 కోట్లు మంజూరు చేయగా ప్రాజెక్టు ఆధునీకరణ పనులు పూర్తిచేశారు.ప్రస్తుతం పెదవాగుకు గండిపడటంతో దాదాపు 12 వందల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. అందులో 400 ఎకరాల వరి, 350 పత్తి, 50 ఎకరాలకుపైగా ఆయిల్‌పామ్ పంట దెబ్బతినగా మరో 300 ఎకరాల్లో ఇసుక మేట వేసినట్టు తెలుస్తున్నది. పొత్తూరు, బచ్చువారిగూడెం, నారాయణపురం, వద్దిరంగాపురం, ఖమ్మంపాడు తదితర ప్రాంతాల్లో అపారనష్టం సంభవించింది. పలుచోట్ల ఏపుగా పెరిగిన ఆయిల్‌పామ్ చెట్లు సైతం నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాయి.

# దాశరథి ఉద్యమ ప్రస్థానం స్ఫూర్తిదాయకం : గోరటి వెంకన్న

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు స్ఫూర్తి ప్రధాత, తెలంగాణను ఆత్మలో ప్రతిష్ఠించుకున్న అరుదైన కవి దాశరథి రంగాచార్య అని ప్రముఖ వాగ్గేయ కారుడు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. దాశరథి జయంతి వేడుకలను ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్‌లో నిర్వహించారు. దాశరథి చిత్రపటానిక పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోరటి వెంకన్న మాట్లాడుతూ..ఆయన కవిత్వంలో తెలంగాణ అస్తిత్వం పురివిప్పి నర్తించింది. నిజాం పరిపాలనలో కళపెళ ఉడికిన కాలానికి అక్షరానువాదమై నిలిచిందన్నారు.తెలంగాణ అస్తిత్వాన్ని తన రచనల ద్వారా చాటిచెప్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. జైలు గోడల మీద బొగ్గుముక్కతో ఆయన రాసిన 'నా తెలంగాణ కోటి రత్నాల వీణ' అజరామరమై నేటికీ స్ఫూర్తిస్తుందని, ఆ కవితను నిజామాబాద్‌లోని జైలు ఉండి రాశాడని గుర్తు చేశారు. దాశరథి శత జయంతి ఉత్సవాలను ప్రారంభించుకుంటున్న వేళలో.. ఆయన సమున్నత సాహిత్య జీవన ప్రస్థానాన్ని సముజ్వలంగా స్మరించుకోవాలి. ఆయన చూపిన దారిలో



అన్నార్తులు అనాథలుండని నవయుగాన్ని నిర్మించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
సోమవారం 22 జూలై 2024

# క్రీడలు



## పంతం నెగ్గించుకున్న గౌతమ్ గంభీర్.. టీమిండియా బౌలింగ్ కోచ్‌గా పాక్ మాజీ కోచ్!




టీమిండియా హెడ్ కోచ్‌గా నియమితుడైన గౌతమ్ గంభీర్ తన పంతం నెగ్గించుకున్నాడు. సహాయక సిబ్బంది నియామకం విషయంలో తనకు అనుకూలంగా ఉండేవారినే ఎంపిక చేసుకున్నాడు.ముఖ్యంగా బౌలింగ్ కోచ్ విషయంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)తో గంభీర్ గట్టిగా వాదించినట్లు తెలుస్తోంది. తన మాజీ కేకేఆర్ సహచరుడు, సౌతాఫ్రికా దిగ్గజ క్రికెటర్ మోర్నీ మోర్కెల్‌ను బౌలింగ్ కోచ్‌గా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.మోర్నీ మోర్కెల్‌ను బౌలింగ్ కోచ్‌గా నియమించేందుకు బీసీసీఐ సుముఖంగా ఉన్నట్లు సమాచారం. 'మోర్నీ మోర్కెల్‌ను బౌలింగ్ కోచ్ నియమించేందుకు కావాల్సిన ఫార్మాలిటీస్ ఇంకా పూర్తి కాలేదు. కానీ, త్వరలోనే అవి పూర్తవుతాయి. శ్రీలంక సిరీస్ తర్వాత మోర్నీ మోర్కెల్ టీమిండియా బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరిస్తాడు.'అని ఓ బీసీసీఐ అధికారి తెలిపాడు.శ్రీలంక పర్యటనతో టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలను చేపట్టనున్న విషయం తెలిసిందే. జూలై 27 నుంచి భారత్-శ్రీలంక మధ్య మూడు టీ20లు, ఆగస్టు 2 నుంచి మూడు వన్డేల సిరీస్‌లు ప్రారంభం కానున్నాయి. ఈ పర్యటనకు సంబంధించిన జట్లు బీసీసీఐ ఇప్పటికే ప్రకటించింది. అసిస్టెంట్ కోచ్‌లుగా టీమిండియా మాజీ ప్లేయర్ అభిషేక్ నాయర్‌తో పాటు నెదర్లాండ్స్ మాజీ ఆల్‌రౌండర్ టెన్ దస్కాటే నియమించారు. బౌలింగ్ కోచ్ నియామకం పూర్తి కాలేదు. దాంతో ఎన్‌సీఏలో బౌలింగ్ కోచ్‌గా పని చేస్తున్న సాయిరాజ్ తాత్కలిక బౌలింగ్ కోచ్‌గా పనిచేయనున్నాడు.బౌలింగ్ కోచ్ రేసులో ఆర్ వినయ్ కుమార్, మోర్నీ మోర్కెల్, లక్ష్మీపతి బాలాజీలు ఉన్నారు. మోర్నీ మోర్కెల్‌ను బీసీసీఐ ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.మోర్కెల్, గంభీర్ కేకేఆర్‌కు కలిసి ఆడారు. 2014 సీజన్‌లో టైటిల్ కూడా గెలిచారు. లక్నో సూపర్ జెయింట్స్‌కు మెంటార్‌గా ఉన్న సమయంలోనూ మోర్నీ మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా పనిచేశాడు. మోర్నీ మోర్కెల్‌కు అంతర్జాతీయ బౌలింగ్ కోచ్‌గా పనిచేసిన అనుభవం కూడా ఉంది. కొంతకాలం పాటు మోర్కెల్ పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌కు బౌలింగ్ కోచ్‌గా వ్యవహరించాడు.

## కొనసాగుతున్న ఎసిఎ అండర్19 ఇంటర్ క్రికెట్ టోర్నీ

### - 36 పరుగుల తేడాతో నార్త్ జోన్ విజయం



**కడప :** కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ అండర్ -19 ఇంటర్ జోనల్ వన్డే క్రికెట్ టోర్నమెంట్ కొనసాగుతోంది. ఇందులో భాగంగా వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టుపై 36 పరుగుల తేడాతో రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టు ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టు 48.1 ఓవర్లలో 205 పరుగులకు వికెట్లన్నీ కోల్పోయింది. ఆ జట్టులోని ఎవన్ వి లోహిత్ 42 పరుగులు చేశాడు. రెస్ట్ ఆపు సౌత్ జోన్ జట్టులోని టి ప్రదీప్ రెడ్డి 3, ఎస్-ఎస్ హమీద్ 2, డి బాలాజీ 2, టి మోహన్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు 41.5 ఓవర్లలో 169 పరుగులకు ఓటమి చెందింది. ఆ జట్టులోని కె వెంకట్ లోకేష్ 3, ఎవన్‌వి లోహిత్ 3 వికెట్లు తీసుకున్నారు. **కడపపై సెంట్రల్ జోన్ విజయం...** కెఒఆర్‌ఎం క్రికెట్ మైదానంలో జరిగిన మరో మ్యాచ్‌లో కడప జట్టుపై నాలుగు పరుగుల తేడాతో రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టు ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టు 37.0 ఓవర్లలో 221 పరుగులకు వికెట్లన్నీ కోల్పోయింది. ఆ జట్టులోని కె ఆనంద్ 36 పరుగులు చేశాడు. కడప జట్టులోని డి రణధీర్ రెడ్డి 3, ఎ నాగ కుల్లాయప్ప 3, టి ధీరజ్ కుమార్ రెడ్డి 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసి ఓటమి చెందింది. ఆ జట్టులోని ఎవస్ సాయి చేతన్ రెడ్డి 64 (నాటౌట్) పరుగులు చేశాడు. రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టులోని మెహబూబ్ రెండు వికెట్లు తీసుకున్నాడు. **167 పరుగుల తేడాతో విశాఖపట్నం విజయం...** కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో జరిగిన వేరొక మ్యాచ్‌లో కృష్ణా జట్టుపై 167 పరుగుల తేడాతో విశాఖపట్నం జట్టు ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన విశాఖపట్నం జట్టు 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 322 పరుగులు చేసింది. ఆ జట్టులోని ఎం యువన్ అద్భుతంగా బ్యాటింగ్‌లో రాణించాడు. 105 బంతులను ఎదుర్కొని 19 బౌండరీలు, 6 సిక్సర్ల సహాయంతో 152 పరుగులు (సెంచరీ) చేశాడు. కృష్ణా జట్టులోని బి గీత్ 4 వికెట్లు తీసుకున్నారు. అనంతరం 323 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జట్టు 41.2 ఓవర్లలో 155 పరుగులకు వికెట్లన్నీ కోల్పోయి ఓటమి చెందింది. ఆ జట్టులోని శ్రీ నిచ్చరు 29 పరుగులు చేశాడు. విశాఖపట్నం జట్టులోని ఎం పార్థసారథి 5 వికెట్లు, బి యశ్వంత్ 4 వికెట్లు తీసుకున్నారు.

## భారత అథ్లెట్లకు బీసీసీఐ భారీ సాయం..!




భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) మరోసారి తమ పెద్ద మనసును చాటుకుంది. భారత్‌లో ఇతర క్రీడలను ప్రోత్సహించే విషయంలో ఎప్పుడూ ముందుండే బీసీసీఐ.. మరోసారి అండగా నిలిచింది. ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్ 2024 బరిలోకి దిగే అథ్లెట్లకు భారీ సాయం ప్రకటించింది. ఇండియన్ ఒలింపిక్స్ అసోసియేషన్(ఐఓఏ)కు రూ. 8.5 కోట్ల విరాళం అందజేస్తున్నట్లు బీసీసీఐ ప్రకటించింది.ఈ మేరకు బీసీసీఐ సెక్రటరీ జైషా ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. '2024 పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న అథ్లెట్లకు బీసీసీఐ మద్దతుగా నిలిచింది. మేము భారత ఒలింపిక్ అసోసియేషన్‌కు రూ. 8.5 కోట్లు అందిస్తున్నాం'అని జై షా ట్వీట్ చేశారు.జూలై 26 నుంచి ఆగస్ట్ 11 వరకు జరిగే పారిస్ ఒలింపిక్స్‌లో మొత్తం 32 క్రీడల్లో 329 ఈవెంట్స్‌ల్లో అథ్లెట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. భారత్ నుంచి పారిస్ ఒలింపిక్స్‌కు 111 మంది అర్హత సాధించారు. మొత్తం 16 క్రీడల్లో పోటీ పడనున్నారు. అచంట శరత్, పీవీ సింధులు ఆరంభ వేడుకల్లో భారత బృందానికి ఫ్లాగ్ బెరర్‌గా వ్యవహరించనున్నారు.1920 నుంచి భారత అథ్లెట్లు ఒలింపిక్స్‌లో పోటీపడుతున్నారు. గత టోక్యో ఒలింపిక్స్‌లో 124 మంది భారత అథ్లెట్లు బరిలోకి దిగగా.. ఈ సంఖ్య ఈసారి 111కు పడిపోయింది. క్రీడల సంఖ్య కూడా 18 నుంచి 16కు తగ్గింది. టోక్యో ఒలింపిక్స్‌లో ఫెన్సింగ్, జిమ్నాస్టిక్స్ ఈవెంట్లలో అర్హత సాధించిన భారత ప్లేయర్లు.. ఈ సారి క్వాలిఫై కాలేకపోయారు.టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ 7 పతకాలు సాధించింది. ఇందులో నీరజ్ చోప్రా బంగారు పతకం ఉండగా.. మీరాభాయి చాను, రవికుమార్ దహియా రజత పతకాలు సాధించింది. పీవీ సింధు, లోవ్లీనా బోర్గోహైన్, బజరంగ్ పూనియాలు కాంస్య పతకాలు సాధించారు.

## యూఏఈపై టీమిండియా ఘన విజయం!




మహిళల ఆసియా కప్ 2023 టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ జైత్రయాత్ర కొనసాగుతోంది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. యూఏఈతో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 78 పరుగుల తేడాతో గెలుపొందింది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 201 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(47 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 66), వికెట్ కీపర్ రిచా ఘోష్(29 బంతుల్లో 12 ఫోర్లు, సిక్స్‌తో 64 నాటౌట్) హాఫ్ సెంచరీలతో దుమ్మురేపారు. ఓపెనర్ షెఫాలీ వర్మ(18 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 37) మెరుపు ఆరంభం అందించింది. టీ20 క్రికెట్‌లో భారత మహిళల జట్టుకు ఇదే అత్యధిక స్కోర్.అనంతరం లక్ష్యచేధనకు దిగిన యూఏఈ 7 వికెట్ల నష్టానికి 123 పరుగులు చేసి ఓటమిపాలైంది. అమెరికా జట్టులో ఈషా రోహిత్ ఓజా(36 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 38), కవిషా(32 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 40 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో దీప్తి శర్మ రెండు వికెట్లు తీయగా.. రేణుకా సింగ్, తనుజా కన్వర్, పుజా వస్త్రాకర్, రాధా యాదవ్ తలో వికెట్ పడగొట్టారు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఆదిలోనే ఓపెనర్ స్మృతి మంధాన(13) వికెట్ కోల్పోయింది. స్మృతి ఔటైనా షెఫాలీ వర్మ దూకుడుగా ఆడింది. హాఫ్ సెంచరీ దిశగా సాగిన ఆమె కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగింది. ఆ వెంటనే క్రీజులోకి వచ్చిన దయాలన్ హేమలత(2) క్లీన్ బౌల్డ్ అవ్వడంతో 52 పరుగులకే భారత్ 3 కీలక వికెట్లు కోల్పోయింది.ఈ పరిస్థితుల్లో జెమీమాతో కలిసి కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ చెలరేగింది. 54 పరుగులు జోడించిన అనంతరం జెమీమా(14) ఔటవ్వగా.. రిచా ఘోష్ సాయంతో హర్మన్ ప్రీత్ కౌర్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుంది. రిచా ఘోష్ వరుస బౌండరీలతో యూఏఈ బౌలర్లపై విరుచుకుపడింది. ఈ క్రమంలో 26 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రిచా ఘోష్ జట్టు స్కోర్‌ను 200 ధాటించింది.చివరి ఓవర్‌లో హర్మన్ ప్రీత్ కౌర్ రనౌటైనా.. పూజా వస్త్రాకర్ సాయంతో చివరి 5 బంతుల్లో 20 పరుగులు రాబట్టింది. చివరి 5 బంతులను వరుసగా బౌండరీకి తరలించింది. ఈ విధ్వంసకర ఇన్నింగ్స్‌తోనే అంతర్జాతీయ టీ20ల్లో తొలి హాఫ్ సెంచరీ నమోదు చేసింది.



## బాంబ్రీకి మూడో ఏటీపీ టైటిల్.. నాదల్‌కు భంగపాటు

భారత టెన్నిస్ స్టార్ యుకీ బాంబ్రీ మరో ఏటీపీ టైటిల్ గెలుపొందాడు. ఆదివారం జరిగిన స్విస్ ఓపెన్ పురుషుల డబుల్స్ ఫైనల్లో బాంబ్రీ, అల్బనో ఒలివెట్టీ జోడీ విజేతగా నిలిచింది.మరోవైపు మాజీ నంబర్ 1 రఫెల్ నాదల్‌కు భంగపాటు తప్పలేదు.రెండేండ్ల తర్వాత స్విస్ ఓపెన్ ఫైనల్ ఆడిన రఫాను పోర్చుగల్ కుర్రాడు నునో బొర్జెస్ ఓడించాడు. రెండు సెట్లలో స్పెయిన్‌ను నిలువరించిన బొర్జెస్ 6-3, 6-2తో విజయం సాధించాడు. తొలి ఏటీపీ ఫైనల్లోనే ఈ పోర్చుగల్ కెరటం టైటిల్ విజేతగా అవరించడం విశేషం. దాంతో, ఒలింపిక్స్ ముందు ఏటీపీ ట్రోఫీ గెలవాలనుకున్న నాదల్ కల కలగానే మిగిలింది.

## సొంతగడ్డపై శతక గర్జన.. ఆ ఇద్దరి రికార్డుకు ఎసరు



ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్ కెరీర్‌లో మరో ఘనత సాధించాడు. సొంత ప్రేక్షకుల సమక్షంలోటెస్టుల్లో 32వ సెంచరీ బాదేశాడు. ఫ్యాబ్ 4లో ఒకడైన రూట్ సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరుగుతున్న ట్రెంట్ బ్రిడ్జ్ టెస్టులో ఈ ఫీట్ సాధించాడు. రెండో ఇన్నింగ్స్‌లో క్రీజులో పాతుకుపోయిన రూట్.. విండీస్ బౌలర్ల ఎత్తులను చిత్తు చేస్తూ శతక గర్జన చేశాడు.ఆదివారం కరీబియన్ బౌలర్లను ఉతికేస్తూ 32వ సెంచరీ బాదిన రూట్.. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్, ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ రికార్డును సమం చేశాడు. మరొక్కసారి మూడంకెల స్కోర్ కొడితే ఇంగ్లండ్ లెజెండ్ అలెస్టర్ కుక్ రికార్డు బ్రేక్ చేస్తాడు.అంతర్జాతీయ క్రికెట్‌లో టెస్టు ఫార్మాట్‌కు అతికినట్టు సరిపోయే రూట్ 32వ సెంచరీతో తానొక దిగ్గజమని చాటాడు. అతడి కంటే ఉందు స్టీవ్ స్మిత్, విలియమ్సన్‌లు ఈ ఘనత సాధించారు. స్మిత్ కంటే తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే కేన్ మామ 32 సెంచరీల మైలురాయికి చేరుకున్నాడు.

## హార్థిక్ పాండ్యాకు భారత చీఫ్ కోచ్ షరతు!




భారత టీ-20 మాజీ కెప్టెన్ హార్థిక్ పాండ్యాను కష్టాలు ఒకదాని వెంట ఒకటిగా చుట్టుముడుతున్నాయి. భారత వన్డేజట్టులో చోటు ప్రశ్నార్థకంగా మారింది.భారత డాషింగ్ ఆల్ రౌండర్, మాజీ టీ-20 కెప్టెన్ హార్థిక్ పాండ్యాకు నయాకోచ్ గౌతం గంభీర్ షరతు విధించాడు.చాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే భారతజట్టులో చోటు దక్కాలంటే ఫిట్ నెస్ నిరూపించుకోడం అనివార్యమని హెచ్చరించాడు.**టీ-20 కెప్టెన్సీ హుష్ కాకి.....** ఇటీవలే ముగిసిన ఐసీసీ టీ-20 ప్రపంచకప్ లో భారత్ విజేతగా నిలపడంలో జట్టు వైస్ కెప్టెన్ గా హార్థిక్ పాండ్యా తనవంతు పాత్ర నిర్వర్తించాడు. టీ-20 ఫార్మాట్ నుంచి రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో భారతజట్టుకు హార్థిక్ పాండ్యానే పూర్తిస్థాయి నాయకుడు అనుకొనేలోపే కెప్టెన్సీ చేజారిపోయింది.భారతజట్టు చీఫ్ కోచ్ గా గౌతం గంభీర్ పగ్గాలు చేపట్టడంతోనే హార్థిక్ పాండ్యాకు కష్టాలు మొదలయ్యాయి. వచ్చీరావడంతోనే హార్థిక్ పాండ్యా ను వైస్ కెప్టెన్సీ నుంచి తొలగించి మరీ హుకుం జారీ చేశాడు.ఐసీసీ మినీ ప్రపంచకప్ ( చాంపియన్స్ ట్రోఫీ)లో పాల్గొనే భారతజట్టులో పాండ్యాకు చోటు దొరకాలంటే ముందుగా ఫిట్ నెస్ నిరూపించుకోవాలని చీఫ్ కోచ్ గౌతం గంభీర్ స్పష్టం చేశాడు.వన్డే మ్యాచ్ లు ఆడటంతో పాటు 10 ఓవర్లపాటు బౌలింగ్ చేసి తీరాల్సిందేనని పాండ్యాను గంభీర్ కోరాడు.**కెప్టెన్సీ చేజారటానికి అదేకారణం...**టీ-20 ఫార్మాట్లో రోహిత్ శర్మ వారసుడిగా భారతజట్టు పగ్గాలు చేపట్టాల్సిన హార్థిక్ పాండ్యాను కాదని సూర్యకుమార్ యాదవ్ ను కెప్టెన్ గా నియమించారు. శ్రీలంకతో తీన్మార్ టీ-20 సిరీస్ లో పాల్గొనే భారతజట్టుకు సూర్యకుమార్ యాదవ్ ను కెప్టెన్ గా నియమించడం ద్వారా హార్థిక్ పాండ్యాకు కొత్తకోచ్ గంభీర్ షాకిచ్చాడు. టీ-20 ఫార్మాట్లో నాలుగు ఓవర్ల బౌలింగ్ కే పరిమితమైన పాండ్యా..వన్డేల్లో మొత్తం 10 ఓవర్లు బౌలింగ్ చేయకతప్పని పరిస్థితి నెలకొని ఉంది.స్పిన్ ఆల్ రౌండర్లు వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ లతో పాటు ఆంధ్ర యువఆల్ రౌండర్ నితీశ్ రెడ్డిని సైతం చాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంచేలా టీమ్ మేనేజ్ మెంట్ చర్యలు తీసుకొంది.ముగ్గురు యువఆల్ రౌండర్లు అందుబాటులో ఉండడంతో చాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే భారతజట్టులో పాండ్యాచోటుకు గ్యారెంటీ లేకుండా పోయింది. మినీ ప్రపంచకప్ లో పాల్గొనే భారతజట్టులో చోటు దక్కించుకోవాలంటే..డిసెంబర్ 20 నుంచి జనవరి 18 వరకూ జరిగే 2024-25 విజయ్ హజారే ట్రోఫీలో పాల్గొనడం ద్వారా ఫిట్ నెస్ నిరూపించుకోవాల్సి ఉంది.2025 ఫిబ్రవరి 6 నుంచి ఇంగ్లండ్ వేదికగా చాంపియన్స్ ట్రోఫీ ( మినీ ప్రపంచకప్ ) ప్రారంభంకానుంది.2017 చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పాకిస్థాన్ చేతిలో భారత్ ఓటమి పొందిన సమయంలో పాండ్యా బౌలర్ గా తన కోటా 10 ఓవర్లలో 53 పరుగులిచ్చి 1 వికెట్ పడగొట్టాడు.బ్యాటర్ గా పాండ్యా 43 బంతుల్లో 6 సిక్సర్లు, 4 ఫోర్లతో 76 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు.

# 'గేమ్ ఛేంజర్' రిలీజ్ అప్పుడే.. దిల్ రాజు ప్రకటన

ఇంటర్నెట్ డెస్క్: రామ్ చరణ్ హీరోగా దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'గేమ్ ఛేంజర్'.ఈ క్రేజీ ప్రాజెక్టు ఎప్పుడొస్తుందా? అని చరణ్ అభిమానులు, సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'రాయన్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో అభిమానులు ఆ విషయమై అడగ్గా నిర్మాత దిల్ రాజు స్పందించారు. క్రిస్మస్‌కు కలుద్దామంటూ వ్యాఖ్యానించారు. ఈ అప్‌డేట్‌పై ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేశారు.పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న చిత్రమిది. కియారా అడ్వాణీ కథానాయిక. అంజలి, ఎస్. జె. సూర్య, నవీన్ చంద్ర, శ్రీకాంత్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాని తెరకెక్కిస్తూ దర్శకుడు శంకర్ 'భారతీయుడు 2' విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీంతో, 'గేమ్ ఛేంజర్' ఇప్పుడప్పుడే రాదని చాలామంది ఫిక్స్ అయ్యారు. 'భారతీయుడు 2' ప్రమోషన్స్‌లో భాగంగా ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న శంకర్‌ని 'గేమ్ ఛేంజర్' ఈ ఏడాదిలో వస్తుందా? అని విలేకరులు ప్రశ్నించగా ఫైనల్ ఎడిటింగ్ అయ్యాక విడుదల తేదీ ప్రకటిస్తామన్నారు. ఈలోగా దిల్ రాజు సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇది శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ఆయన నిర్మిస్తున్న 50వ చిత్రం కావడం విశేషం.'నేను తెరకెక్కించిన తమిళ చిత్రాలకు తెలుగులోనూ మంచి ఆదరణ దక్కింది. అందుకే నేరుగా తెలుగులోనే ఓ సినిమా తీయాలని ఎప్పుడూ అనుకుంటూ ఉండేవాణ్ని. ఆ మేరకు చేసిన కొన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఎట్టకేలకు 'గేమ్ ఛేంజర్'తో నా కల నెరవేరుతోంది. కార్తీక్ సుబ్బరాజు కథతో దీన్ని రూపొందిస్తున్నా. ఇది పూర్తిస్థాయి యాక్షన్ చిత్రం. నా నుంచి ఇలాంటి మాస్ సినిమా వచ్చి చాలా కాలమైంది" అంటూ శంకర్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఈ చిత్రంపై అంచనాలను మరింతగా పెంచుతున్నాయి.




తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811




LIC
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA
JEEVAN UMANG
జీవితాంతం పెన్షన్
100 సంవత్సరాల భరోసా
మనం ఉన్నంత కాలం మనకి మన తరవాత మన పిల్లలకి సైతం ఆర్థిక భరోసా అందించే ఏకైక ఇన్సూరెన్స్ పాలసీ
1 లక్ష రూపాయలు చొప్పున కేవలం 15 సంవత్సరాలు చెల్లించండి
ఇక పొందండి 16 వ సంవత్సరం నుండి 8% గ్యారెంటీ రిటర్న్స్‌తో
జీవితాంతం 1 లక్ష రూపాయలు ప్రతి సంవత్సరం
మరియు జీవితానంతరం మీ వారసులకు ఇవ్వండి సుమారుగా
1 కోటి రూపాయలు
0 నుండి 55 సం..ల వయసు గల వారు ఈ పాలసీ కి అర్హులు
15,20,25,30 టర్మ్‌లతో Yearly, Half Yearly, Quarterly, Monthly
పేమెంట్ ఆప్షన్ మరియు లోన్ సదుపాయం కలదు.


మన్నే సతీష్ కుమార్
LIC & STAR HEALTH ADVISOR అడ్వైజర్
93475 97435
LIC
MDRT
Email: satishmannelic@gmail.com

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written